జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 15 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 68 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:38 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

**ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

న్యూఢిల్లీ, మే14 (ప్రజాజ్యోతి): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్‌ను కేంద్రం నియమించింది. ఏప్రిల్ 29న ప్రీతి సుదన్ పదవీకాలం ముగిసిన తర్వాత యూపీఎస్సీ ఛైర్మన్

మిగతా1 2లో..

## పాకిస్థాన్ మాకు నిజమైన మిత్ర దేశం..

**భవిష్యత్తులోనూ అండగా ఉంటాం**

**టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ స్పష్టీకరణ**

న్యూఢిల్లీ, మే14 (ప్రజాజ్యోతి): నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న తరుణంలో, ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ తమకు నిజమైన

మిగతా 2లో..

## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు



న్యూఢిల్లీ, మే14 (ప్రజాజ్యోతి):
న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన[illegible]ర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి

మిగతా 2లో..

## మరో సెమీ కండక్టర్ యూనిట్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

- ఉత్తరప్రదేశ్ లోని జెవార్‌లో ఆరో యూనిట్ ఏర్పాటు
- ఫాక్స్‌కాన్ , హెచ్‌సీఎల్ సంయుక్తంగా ప్లాంట్ ఏర్పాటు
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్టవ్ వెల్లడి



న్యూఢిల్లీ, మే14 (ప్రజాజ్యోతి):
సెమీ కండక్టర్ల విషయంలో దేశ స్వావలంబన సాధించే దిశగా కేంద్రం ముందుడు వేసింది. మరో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,707 కోట్ల పెట్టుబడితో ఉత్తరప్రదేశ్ లోని జెవార్‌లో ఆరో యూనిట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హెూన్ హాయ్ టెక్నాలజీ గ్రూప్‌నకు

మిగతా 2లో..

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల సమావేశం

'ఆపరేషన్ సిందూర్' పై సమగ్ర నివేదిక అందజేత



న్యూఢిల్లీ, మే14 (ప్రజాజ్యోతి):
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాధిపతులు భేటీ అయ్యారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను సైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి సమర్పించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, కట్టుదిట్టమైన చర్యలను ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు."రక్షణ దళాల అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైన్యాధ్యక్షుడు

మిగతా 2లో..

## సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

**చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ**

న్యూఢిల్లీ, మే14 (ప్రజాజ్యోతి):
సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే

మిగతా 12లో..



## వేయి స్తంభాల గుడిలో మెరిసిన సుందరీమణులు

- సాంప్రదాయ చీర కట్టులో ప్రపంచ సుందరీమణులు
- నంది విగ్రహం వద్ద ఫోటో షూట్
- రుద్రశ్వర స్వామి కి అభిషేకం
- హెూటల్ హరిత కాకతీయలో బతుకమ్మ ఆటపాట.
- వరంగల్ నగర సందర్శన కు వచ్చిన 20దేశాల సుందరీమణులు.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 14, ప్రజా జ్యోతి:
ఆనాటి కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, వరంగల్ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోటను సందర్శించేందుకు హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుధవారం సాయంత్రం హనుమకొండ కు చేరుకున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సు లో విశ్వ సుందరి పోటీల్లో

మిగతా 12లో..

# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

**గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం**

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి

సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేత



హైదరాబాద్,మే14 :
గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి

మిగతా 2లో..

## రామప్ప దేవాలయానికి చేరుకున్న ప్రపంచ సుందరీమణులు

**అపూర్వ ఘనస్వాగతం పలికిన ములుగు జిల్లా యంత్రాంగం**

**గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం**

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయానికి ప్రపంచ సుందరీమణులు చేరుకున్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్,జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీ మహిళలకు ఘన స్వాగతం పలికారు.గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం

మిగతా 12లో..



# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

- 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం
- పుణ్యస్నానం చేయనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు



కాళేశ్వరం, మే14 (ప్రజాజ్యోతి):
జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ,

మిగతా 2లో..

## స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి
- ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు

న్యూఢిల్లీ, మే14 (ప్రజాజ్యోతి):
దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా,

మిగతా 2లో..



## నీరజ్ చోప్రాకు విశిష్ట గౌరవం

**టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హెూదా**

న్యూఢిల్లీ, మే14 (ప్రజాజ్యోతి):
భారత జావెలిన్ త్రో స్టార్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రాదేశిక సైన్యం (టెరిటోరియల్ ఆర్మీ) అతడికి గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హెూదాను ప్రదానం చేసింది. ఈ నియామకం ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రభుత్వ అధికారిక పత్రిక అయిన 'ది గెజిట్ ఆఫ్ ఇండియా' ఈ నియామకానికి

మిగతా 12లో..

## 21రోజుల్లో 31మంది మావోయిస్టులు మృతి

**కర్రెగుట్టలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్**

**సీఆర్‌పీఎఫ్ డీజీ, ఛత్తీస్‌గఢ్ డీజీపీ వెల్లడి**

హైదరాబాద్, మే14 (ప్రజాజ్యోతి):
ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టలో జరిగి భారీ నక్సల్ ఆపరేషన్స్‌లో మావోయిస్టులకు భారీగానే ఎదురుదెబ్బ తగిలింది. ఆపరేషన్ కగార్ పేరుతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు ఛత్తీస్‌గఢ్

మిగతా 2లో..

## కెసిఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్‌లో విలీనం కానున్న బీఆర్ఎస్
- జూన్ 2 లేదా 9న ముహూర్తం
- ఎన్‌విఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మే14:
కెసిఆర్ సిఎంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని తెలంగాణ బిజెపి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య డీల్ కుదిరిందని జోస్యం చెప్పారు. బుధవారం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ స్థానంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని, కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం కాబోతోందని, జూన్ 2న లేదా డిసెంబర్ 9 తర్వాత విలీనం ఉంటుందన్నారు. కెటిఆర్ నాయకత్వంలో పని చేస్తానన్న హరీష్‌రావు వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.రేవంత్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని మండిపడ్డారు. ఒక గ్రామంలో కటిక పేద కుటుంబం, వికలాంగుల కుటుంబం, దళిత కుటుంబం కూడా అదేనని కానీ ఇందిరమ్మ ఇల్లు రాలేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలో ధనికులకే పథకాలు అందుతున్నాయని ధ్వజమెత్తారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిఆర్ఎస్ వాళ్లకు, రేవంత్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కు చెందిన వ్యక్తులకు సంక్షేమ పథకాలు అందుతున్నామని ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. రెండు ప్రభుత్వాలలో పేదవారికి సంక్షేమ పథకాలు అందడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం ఖాయమంటూ బీజేపీ నేత చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో ఈ అంశం హాట్‌టాపిక్‌గా మారింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే అంటూ చాలా సార్లు బీజేపీ ఆరోపణలు చేసింది. బీజేపీకి కాంగ్రెస్‌కు మధ్య అంతర్గత ఒప్పందం ఉందంటూ బీఆర్ఎస్ పార్టీ కూడా ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం


## కాల్పుల విరమణతో మోదీ ఇమేజ్ పెరిగిందా?.. తగ్గిందా!

పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోదీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడిగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోదీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోదీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోదీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోదీ 'స్ట్రాంగ్ మ్యాన్' ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోదీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోదీ డ్యామేజ్ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణపై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోదీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోదీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోదీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్సేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్టు రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోదీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పాకిస్థాన్ సైనికుల్లో డ్రైవ్స్‌ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారతీయుల, ప్రజలను రక్షించుకోవటానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్లే కనిపిస్తోంది. జవాన్లతో మోదీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'మహిళల సిందూరాన్ని చెరిపిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్పిన ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోదీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్ధానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోదీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోదీ ప్రసంగాలకు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోదీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమని' పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించడం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబరాలు చేసుకున్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోదీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజ్ కంట్రోల్ చేసుకోకపోతే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోకి వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్–పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోదీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది. మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోదీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

## 21రోజుల్లో 31మంది మావోయిస్టులు మృతి

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు, సీఆర్‌పీఎఫ్ అధికారులు తెలిపారు. బుధవారం బీజాపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆపరేషన్‌కు సంబంధించిన విషయాలు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఆర్‌పీఎఫ్ డీజీ, చత్తీస్‌గఢ్ డీజీపీ పాల్గొన్నారు.'కర్రెగుట్ట కొండలు చుట్టూ ఏప్రిల్ 21న ఆపరేషన్ కగార్ పేరుతో దీనిని ప్రారంభించాం. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్‌లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. చత్తీస్‌గఢ్ పోలీసులు, సీఆపీఎఫ్ సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్‌ను విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్‌లో మొత్తం 21 ఎన్‌కౌంటర్లు జరిగాయి. 16మంది మహిళ కేడర్స్‌తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి %హూ=, Xచీూఖూ%, ఇతర ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం' అని ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్ దేవ్‌గౌతమ్ తెలిపారు.ఇక మృతుల్లో 28మందిని గుర్తించినట్లు సీఆర్‌పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ పేర్కొన్నారు. వారిలో రూ. 1.75 కోట్ల రివార్డ ఉన్న మావోయిస్టు కూడా చనిపోయినట్లు తెలిపారు. 'కర్రెగుట్టలో 214 బంగర్లు గుర్తించి ధ్వంసం చేశాం. 450 ఐఈడీలు, 818 బారెల్ గ్రెనేడ్ లాంచర్ల షెల్స్, 899 కార్డ్‌టెక్స్ డిటోనేటర్లు, భారీ మొత్తం పేలుడు పదార్థలను స్వాధీనం చేసుకున్నాం. అంతేకాకుండా దాదాపు 12,000 కిలోల ఆహార పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నాం. దేశంలోని 6 జిల్లాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో ఛత్తీస్‌గఢ్‌లో నాలుగు, మహారాష్ట్ర, ఝూర ండ్‌లో ఒక్కొక్కటి ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో సుక్మా, బీజాపూర్, నారాయణపూర్, కాంకేర్ జిల్లాలు నక్సల్స్ ప్రభావిత జిల్లాలు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజం పూర్తిగా అంతమవుతుంది. నక్సలిజాన్ని ఎలాగైనా నిర్మూలించాలి. ఇదే మా ప్రతిజ్ఞ. ఇక ఈ ప్రాంతంలో మా కదలికను తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నాం. పూర్వం, ప్రజలు ఆలయంలో పూజలు చేయడానికి ఇక్కడికి వచ్చేవారు. ఇక్కడ నక్సలైట్ శిబిరాలు ఏర్పాటు చేసినప్పటీ నుంచి ఈ కార్యకలాపాలు ఆగిపోయాయి. మేం దాన్ని మళ్లీ ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని డీజీపీ తెలిపారు.




## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల సమావేశం

మొదటిపేజీ తరువాయి..

జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాల అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికా దళాల అధిపతి అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం యొక్క ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని రాష్ట్రపతి భవన్ తన ట్వీట్‌లో పేర్కొంది.

## పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి..

ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్–1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

మొదటిపేజీ తరువాయి..

రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది.

## 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

మొదటిపేజీ తరువాయి..

రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత. బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు.

కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫాం 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేసి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు భావించింది. ఈ విషయాన్ని కోర్టు సుమోటోగా స్వీకరించింది.

## స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

మొదటిపేజీ తరువాయి..

అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు.ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది.

## యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

మొదటిపేజీ తరువాయి..

పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో తాజాగా అజయ్ కుమార్‌ను యూపీఎస్సీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.1985 నాటి ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అజయ్ కుమార్‌ది కేరళ క్యాడర్. 2019 ఆగస్టు 23 నుంచి 2022 అక్టోబర్ 31 వరకు రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు ఇతర పరీక్షలను యూపీఎస్సీ నిర్వహించే విషయం తెలిసిందే. యూపీఎస్సీకి ఓ ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇక, యూపీఎస్సీ ఛైర్మన్‌ను ఆరేళ్ల కోసం అపాయింట్ చేస్తారు. లేదా ఆ వ్యక్తి వయసు 65 ఏళ్లు దాటకుండా ఉండాలి.

## మరో సెమీ కండక్టర్ యూనిట్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి..

చెందిన ఫాక్స్‌కాన్ , హెచ్‌సీఎల్ సంయుక్తంగా ఈ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్టవ్ తెలిపారు. ఇది మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్ ఇతర పరికరాల కోసం డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌లను తయారు చేస్తుందని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ల రంగాన్ని మరింత ప్రోత్సహించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ సెమీకండక్టర్ యూనిట్ నిర్మాణంతో దాదాపు 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. సెమీ కండర్టర్ యూనిట్లలో నెలకు 3.6 కోట్ల చిప్‌లను ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు. కండక్టర్లకు వాడే పరికరాలు కూడా భారత్‌లో తయారు చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 60 శాతం సెమీకండక్టర్ల పరికరాలను అమెరికా కంపెనీలే ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు.



## పాకిస్థాన్ మాకు నిజమైన మిత్ర దేశం..

మొదటిపేజీ తరువాయి..

మిత్రదేశమని, భవిష్యత్తులోనూ ఆ దేశానికి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.కాల్పుల విరమణకు సంబంధించి టర్కీకి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ధన్యవాదాలు తెలిపిన నేపథ్యంలో, ఎర్డోగాన్ ఆయనను అభినందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

"నా విలువైన మిత్రుడు షెహబాజ్ షరీఫ్.. టర్కీ–పాకిస్థాన్‌ల మధ్య సోదరభావం అనేది నిజమైన స్నేహానికి నిదర్శనం. ప్రపంచంలో కొన్ని దేశాలు మాత్రమే దీన్ని కొనసాగిస్తాయి" అని ఎర్డోగాన్ పేర్కొన్నారు. టర్కీలో శాంతి, స్థిరత్వాన్ని కోరుకున్నట్లే పాకిస్థాన్‌లో కూడా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. వివాదాల పరిష్కారంలో చర్చలు, రాజీకి ప్రాధాన్యం ఇస్తున్న పాక్ ప్రభుత్వ విధానాన్ని తాము అభినందిస్తున్నట్లు చెప్పారు."గతంలో మంచి, చెడు సమయాల్లో అండగా నిలిచినట్లే.. భవిష్యత్తులోనూ పాక్‌కు అండగా ఉంటాం. పాకిస్థాన్–టర్కీ దోస్తీ జిందాబాద్!" అంటూ ఎర్డోగాన్ ఉద్ఘాటించారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**ఫారం-6**
(ప్రాథమిక ప్రకటన)
(తెలంగాణ సవరణ చట్టం 2016లోని ఛాప్టర్ IIIఎ లోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 14/2025 తేది:13-05-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి తేది:08-05-2025
ఫైల్ నెం.ఉ/2193/2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఎ) తేది:07-05-2025
యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.ఎ/36/2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామములో విస్తీర్ణం ఎ.3.12 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108 I&CAD (LA.R&R/A2) శాఖ, తేది 31.10.2017 ద్వారా బునాది గాని కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన బునాదిగాని కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం పులిగిల్ల గ్రామములో విస్తీర్ణం ఎ.3.12 1/2 గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

జిల్లా:యాదాద్రి భువనగిరి మండలం: వలిగొండ
గ్రామం: పులిగిల్ల

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 26 ఖుష్కి/పట్టా 0.24 | అల్లాడి సుదర్శన్ తండ్రి వెంకటేశం | అల్లాడి సుదర్శన్ తండ్రి వెంకటేశం | 0.22 | --- |
| | నల్ల యాదయ్య తండ్రి వెంకయ్య | నల్ల యాదయ్య తండ్రి వెంకయ్య | 0.02 | --- |
| 27 ఖుష్కి/పట్టా 0.21 | పైళ్ళ యశోద భర్త యాదిరెడ్డి | పైళ్ళ యశోద భర్త యాదిరెడ్డి | 0.16 | --- |
| | అల్లాడి శ్వేత భర్త నర్సిరెడ్డి | అల్లాడి శ్వేత భర్త నర్సిరెడ్డి | 0.05 | --- |
| 39 ఖుష్కి/పట్టా 0.24 1/2 | పైళ్ళ లత భర్త నర్సిరెడ్డి | పైళ్ళ లత భర్త నర్సిరెడ్డి | 0.07 | --- |
| | పైళ్ళ రవీందర్‌రెడ్డి తండ్రి రామలక్ష్మారెడ్డి | పైళ్ళ రవీందర్‌రెడ్డి తండ్రి రామలక్ష్మారెడ్డి | 0.07 | --- |
| | పైళ్ళ బుచ్చిరెడ్డి తండ్రి రామిరెడ్డి | పైళ్ళ బుచ్చిరెడ్డి తండ్రి రామిరెడ్డి | 0.07 | --- |
| | పైళ్ళ సత్తిరెడ్డి తండ్రి యాది రెడ్డి | పైళ్ళ సత్తిరెడ్డి తండ్రి యాది రెడ్డి | 0.07 | --- |
| | పైళ్ళ శ్రీలత భర్త సత్తి రెడ్డి | పైళ్ళ శ్రీలత భర్త సత్తి రెడ్డి | 0.06 1/2 | --- |
| 40 ఖుష్కి/పట్టా 0.15 | బొబ్బల సుగుణమ్మ భర్త మోహన్ రెడ్డి | బొబ్బల సుగుణమ్మ భర్త మోహన్ రెడ్డి | 0.07 1/2 | - |
| | బొబ్బల ప్రభాకర్‌రెడ్డి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి | బొబ్బల ప్రభాకర్‌రెడ్డి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి | 0.07 1/2 | - |
| | బొబ్బాల ప్రవీణ్‌రెడ్డి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి | బొబ్బాల ప్రవీణ్‌రెడ్డి తండ్రి శ్రీనివాస్ | | |
| 41 ఖుష్కి/పట్టా 0.14 | మంత్రి శ్రీశైలం తండ్రి బీరు మల్లయ్య | మంత్రి శ్రీశైలం తండ్రి బీరు మల్లయ్య | 0.03 1/2 | --- |
| | మంత్రి కొమరేష్ తండ్రి బీరు మల్లయ్య | మంత్రి కొమరేష్ తండ్రి బీరు మల్లయ్య | 0.03 1/2 | --- |
| | మంత్రి రాజమల్లయ్య తండ్రి బీరు మల్లయ్య | మంత్రి రాజమల్లయ్య తండ్రి బీరు మల్లయ్య | 0.03 1/2 | --- |
| | మంత్రి శ్రీనివాస్ తండ్రి బీరు మల్లయ్య | మంత్రి శ్రీనివాస్ తండ్రి బీరు మల్లయ్య | 0.03 1/2 | --- |
| 42 ఖుష్కి/పట్టా 0.12 1/2 | బొబ్బలి మాధవరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | బొబ్బలి మాధవరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | | --- |
| | బొబ్బలి మధుసూదన్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | బొబ్బలి మధుసూదన్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | | --- |
| | బొబ్బలి ప్రేమ లతా భర్త వెంకటరెడ్డి | బొబ్బలి ప్రేమ లతా భర్త వెంకటరెడ్డి | 0.12 1/2 | --- |
| | బొబ్బలి కలమ్మ భర్త నర్సింహారెడ్డి | బొబ్బలి కలమ్మ భర్త నర్సింహారెడ్డి | | --- |
| | బొబ్బాల మహేందర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | బొబ్బాల మహేందర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | | --- |
| 498 ఖుష్కి/పట్టా 0.03 1/2 | పెద్దిరెడ్డి క్రిష్టారెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | పెద్దిరెడ్డి క్రిష్టారెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | | --- |
| | పెద్ది రామ్‌రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | పెద్ది రామ్‌రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | 0.02 | --- |
| | సోలిపురం దేవేందర్ రెడ్డి తండ్రి ముత్యంరెడ్డి | సోలిపురం దేవేందర్ రెడ్డి తండ్రి ముత్యంరెడ్డి | 0.01 1/2 | --- |
| 499 ఖుష్కి/పట్టా 0.04 | సోలిపురం ముత్యంరెడ్డి తండ్రి హనుమారెడ్డి | సోలిపురం ముత్యంరెడ్డి తండ్రి హనుమారెడ్డి | 0.02 | --- |
| | పెద్ది రెడ్డి క్రిష్టారెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | పెద్ది రెడ్డి క్రిష్టారెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | --- |
| | పెద్ది రామ్‌రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | పెద్ది రామ్‌రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | 0.02 | --- |
| | పెద్ది రెడ్డి లక్ష్మా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | పెద్ది రెడ్డి లక్ష్మా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | --- |
| 501 ఖుష్కి/పట్టా 0.04 | కందాడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | కందాడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | 0.04 | --- |
| | మొత్తం విస్తీర్ణం | | 03-12 1/2 | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకు గాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పనివేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు / తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏదైనా అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు / అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియ జేయవచ్చును.

| సం/- | సం/- | సం/- |
|---|---|---|
| ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా | జాయింట్ కలెక్టర్, యాదాద్రి భువనగిరి | జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి |

DIPR RO.No.91/LA/PP/Advt/Pub/2025-26

**PUBIC NOTICE**

This to inform to the general public at large that, Ade Savitha w/o Ade Dhanraj is intending to advance loan from State Bank of India, Branch Shivaji Chowk, Adilabad, by mortgaging property Plot No. 48, in Sy.No. 61/1/1, plot measuring 40'x50'=2000 Sq Fts, situated at Savargaon-T, Adilabad within the limits of Adilabad Municipality, to the bank.

That, the Original link document No. 136/1995 is been lost.

If any one has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 15 days of the publication of this Notice, with all documents of claim and title.

If no objection is received within 15 days, then the bank will proceed to complete the other formalities for the mortgage and if any claim and objection arise, it shall be deemed to have been waived.

**Bipin Kumar Patel**
Advocate,
ADARSH Building,
N.H.No.44, Adilabad
Dt: 14-05-2025 **Cell: 9440005500**

# జనహిత అన్నపూర్ణ 337వ సారి అన్నదాన కార్యక్రమం



**బెల్లంపల్లి, మే 14(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 337 వ సారి బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని

### పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం

దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నేటికీ 337వ సారి దాత బెంగళూరు వాస్తవ్యులు శ్రీమతి శ్రీ ఇల్లెందుల అనిత-కేదార్ నాథ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది



దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు కొత్తపల్లి సౌజన్య-శ్రీకాంత్ దంపతులు మరియు జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాతకాల కుమార్, నిచ్చకోల గురుస్వామి, వాలంటర్ పొలంపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

– బౌద్ధ, అంబేద్కర్ సంఘాల డిమాండ్



**వాంకిడి, మే 24(ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం నిర్మల్ జిల్లా మధోల్ నియోజకవర్గంలోని రాళ్ల బోరిగాం గ్రామ దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాల గుండాలను వెంటనే కఠినంగా శిక్షించాలని బౌద్ధ, అంబేద్కర్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు, బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. సోమవారం రోజు వైశాఖ బౌద్ధ పూర్ణిమ సందర్భంగా గ్రామ దళితులందరూ కలిసి బుద్ధుని విగ్రహాన్ని, ఏర్పాటు చేసుకొని బుద్ధిపూర్ణిమ జరుపుకోగా ఇది జీర్ణించుకోలేని అగ్రవర్ణాల వారు కుల దుర అహంకారంతో దళితులపై దాడి చేయడం చట్ట రుద్దమని , అలాంటి వారిని వెంటనే అరెస్ట్ చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా కొంతమంది ఆర్ఎస్ఎస్ ,బజరంగదళ్ గూండాలు దళితులు బౌద్ధ పౌర్ణమి జరుపుకోవడం నచ్చక దాడి చేశారని , అలాగే అక్కడి నుండి బుద్ధుడి విగ్రహాన్ని తొలగించడం సరికాదని ఇలా చేసుకుంటూ పోతే ప్రతిదాడి తప్పదని వారిచ్చేరించారు. ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహం వల్ల అగ్రవర్ణాల వారికి ఏమి నష్టం జరిగిందని,విగ్రహాన్ని తొలగిస్తే అక్కడ ఇంకా ఇతర విగ్రహాలు ఉండకుండా ప్రభుత్వ అధికారులు కట్టిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దళితులపై జరిగిన దాడిని సవాల్గా తీసుకొని పోలీస్ శాఖ వెంటనే స్పందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, సమతా సైనిక దళ్ జిల్లా ఇన్చార్జ్ దుర్గం సందీప్, భారతీయ బౌద్ధమసభ ఉపాధ్యక్షులు వినేష్, శ్యామ్ రావు లాహు దుర్గే, అంబేద్కర్ సంఘం కార్యదర్శి రామ్ టీం కి ప్రతాప్,నాయకులు రోషన్ ఉప్రే, సురేందర్ ఉప్రే, బల్వంత్, పోచాలు, మనోజ్, చింటూ, స్వాగత్, వివేక్, అన్నారావు, సంజు, మోను, మారుతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తిదారుల వద్ద చేతివాటం..

– మామూళ్లు ఇవ్వలేక వలసెల్లి పోతున్న వడ్ల కులస్తులు



**ప్రజాజ్యోతి మే14 (చెన్నూరు) :** చెన్నూరు ఫారెస్టు డివిజన్ పరిధిలోని ఓ ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి వద్ద కులస్తుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపించిన ఓ వీడియో సామజిక మాధ్యమంలో ప్రచారం అవుతుండగా, అట్టి ఫారెస్టు అధికారి ఆగడాలు ఆలస్యంగా వెలుగు చూసాయి. టేకు సామాగ్రి తయారీదారుల వద్ద నుండి అధికారుల పేరున భారీగా వసూళ్లు చేస్తూ, వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చెన్నూరు పట్టణ పరిధిలోని పలు టేకు సామాగ్రి తయారీ షాపుల్లో అట్టి డిప్యూటీ రేంజ్ అధికారి తన ప్రత్యేక రికార్డులు ఏర్పాటు చేసుకుంటూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహిస్తున్నా ఒక్కో టేకు సామాగ్రి అమ్మకానికి గానూ రెండు నుండి మూడు వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లుగా ఓ వడ్ల వృత్తిదారుడు ఆరోపించాడు. పలువురు వడ్ల కులస్తులు అట్టి అధికారి ఆగడాలకు తాళలేక లైసెన్సులు రద్దు చేసుకొని వలస వెళ్లినట్లుగా పేర్కొంటూ ఆవేదన వ్యక్తం చేయడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. పర్మిట్ ద్వారా టేకు కర్ర తీసుకువచ్చి వ్యాపారం నిర్వహిస్తున్న వారి వద్దే చేతివాటం చూపిస్తున్న అధికారులు, అక్రమ టేకు సామాగ్రి తయారీ నిర్వహిస్తూ, పెద్ద ఎత్తున దందా నిర్వహించే వారికి కొమ్ము కాస్తూ భారీ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. సామాన్య వడ్ల కులస్తులతో పాటు అక్రమ టేకు దందా నిర్వహిస్తున్న వారి వద్ద వసూళ్లు చేస్తూనే నాడు సామాన్య జీవితం గడిపిన ఓ డిప్యూటీ రేంజ్ అధికారి నేడు కోట్లకు పడగలెత్తాడని, ఇప్పటికైనా ఫారెస్టు ఉన్నత అధికారులు చెన్నూరు పరిధిలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఫారెస్టు అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, నిజాయితీగా కుల వృత్తి నిర్వహించుకునే వడ్ల కులస్తులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

### నేరాల నియంత్రణకే'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 14 (ప్రజా జ్యోతి) :** జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఆదేశాలతో రాజేష్ మీన పర్యవేక్షణలో ఈ రోజు సొన్ మండలం లోని గాంధీ నగర్ గ్రామంలో తెల్లవారుజామున సొన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సొన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ గోపి సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి గ్రామం లో తనిఖీ లు నిర్వహించి తగిన ధ్రువ పత్రాలు లేని 102 ద్విచక్ర వాహనాలను మరియు 3 త్రిచక్ర వాహనాలను సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ మీన ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాలతో నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదనియువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దనిసూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ




విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మీ గ్రామంలో ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు 8712659599కి సమాచారము ఇవ్వాలని, అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని సూచించారు. ఇట్టి ప్రోగ్రాంలో రాజేష్ మీన ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ లు గోపి, అశోక్, ప్రొబేషనరీ ఎస్ఐ సుప్రియ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 14(ప్రజాజ్యోతి) :** నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం గంగన్నపేట గ్రామంలోని రైస్ మిల్ వద్ద మహిళ సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి రాథోడ్ రవీందర్, జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు,ఆదిలాబాద్ జిల్లా ఆర్టీఐ మెంబర్ దూట రాజేశ్వర్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్,మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ సంఘం నాయకులు.

## భైంసా పట్టణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 14( ప్రజా జ్యోతి) :** బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. భైంసా లో షి టీమ్ సిబ్బంది ద్వారా కౌన్సిలింగ్ తో కుటుంబాలు నిలబడుతున్నాయని మేము నిర్మల్ రాక రావటానికి కష్టం గా ఉండటాన్ని ఎస్పీ అర్థం చేసుకుని భైంసా లో కౌన్సిలింగ్ ఇవ్వటం గురించి పిర్యాదు దారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయో మరియు పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ తో చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, నైలు, షి టీమ్ ఇంచార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్ , షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మినీ స్టేడియంలో విద్యార్థులకు అరటిపళ్ల పంపిణీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే14, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బుధవారం ఉదయం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థులకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అరటిపళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్య రీత్యా పండ్ల పంపిణీ కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు.



## అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

– కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే14, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ఆర్ఎఫ్ఆర్ (రైట్‌ఫుల్ ఫారెస్ట్ రూల్స్) అమలుపై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయము తో పనిచేయాలని ఆదేశించారు. మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాలలో రహదారులు, బ్రిడ్జిలు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత అధికారులు అటవీశాఖకు సరైన విధంగా ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ప్రతి శాఖ తమ ప్రపోజల్స్‌ను అటవీశాఖతో సమన్వయం చేసుకుని ముందుగా ఆమోదం పొందాలన్నారు. చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అటవీశాఖ అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత శాఖలకు త్వరితగతిన పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కాలనీ స్థలం కబ్జాను అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

- ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు బెల్లంపల్లి తహసిల్దార్ జోష్ణ



**బెల్లంపల్లి, మే 14(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న జర్నలిస్టు కాలనీ స్థలంలో కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ప్లాటింగ్ చేసి హద్దు రాళ్ళను ఏర్పాటు చేయడంతో రెవెన్యూ అధికారులు బుధవారం తొలగించారు. వివరాల్లోకి వెళితే గత కొన్ని రోజుల కిందట జర్నలిస్టు కాలనీ లోని స్థలంలోకొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా సిమెంటు పోల్స్ పాతిస్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు(టేకులబస్తీ) జర్నలిస్టు కాలనీకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్లను విషయాన్ని వివరించి స్థలాన్ని రక్షించి అర్హులైన జర్నలిస్టులకు సంబంధిత స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయడం జరిగింది. స్పందించిన బెల్లంపల్లి తహసీల్ జోష్ణ ఆదేశాల మేరకు బెల్లంపల్లి రెవెన్యూ ఆర్ఐ మురళీధర్ రెవెన్యూ సిబ్బంది సహాయంతో స్థలంలో పాతిన సిమెంట్ పోల్స్ ను తొలగించారు. ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి జర్నలిస్టు కాలనీ స్థలాన్ని రక్షించినందుకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జోష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా హామీ హెచ్చరించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసుకున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వివాహ వేడుకులకు హజరైనా ఎమ్మెల్సి దండే విఠల్...



**కుమరంభీం మే14(ప్రజా జ్యోతి):** మండలంలోని మర్థిడి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు కోడ్ప విశ్వేశ్వర్ మేనల్లుడు వివాహ వేడుకలకు హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజి జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి.నియేజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్.నాయకులు.జగ్గా గౌడ్.ఉమ్మరి లింగయ్య.రంగు సురేష్ గౌడ్.సామల రాజన్న.అశోక్.తదితరులు పాల్గోన్నారు.

## పెద్దకర్మకు హాజరైన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు...



**బెజ్జూర్ మే14(ప్రజాజ్యోతి) :** మండలం కుంటలమానేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చాకటి విజయ్ గారి తల్లి సుశీల గారు మూడు రోజుల క్రితం పరమపదించారు. ఈ రోజు వారి పెద్దకర్మకు సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు హాజరై చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈకార్యమంలో నాయకులు.తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా చత్రపతి సాంబాజి మహారాజ్ జయంతి



**వాంకిడి, మే 14 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని చత్రపతి సామాజి మహారాజ్ 368వ జయంతిని బుధవారం జేత్వాన్ బుద్ధ విహార్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహోల్కర్ మాట్లాడుతూ మరాఠా రాజ్యానికి రెండవ చత్రపతి రాజు, మరియు చత్రపతి శివాజీ మహారాజ్ వారసుడు. ఆయన రాజీ కాకుండా మంచి యోధుడు, పండితులు రచయిత, ఆలోచనపరుడు అని అన్నారు. ఆయన జీవిత కాలంలో ఒక వంద 120 యుద్ధాలు చేసి అన్నింటిలోనూ గెలుపొందా డని, దక్షిణాది రాష్ట్రాలలో మొఘల్ సామ్రాజ్యాన్ని విస్తరించకుండా ఆపగలిగిన మహావీరుడని అన్నారు. శంభాజి మహారాజ్ తన రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల వల్ల ఆయనకు రిజర్వేషన్ల పితామహుడు అని అంటారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్, బీఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, అంబేద్కర్, బౌద్ధ సంఘం నాయకులు దుర్గం శ్యామ్ రావు, (లహు), రాంటెంకి ప్రతాప్,రోషన్, బల్వంత్, కిషన్,దుర్గ మనోజ్, ఉప్రే సురేందర్, దుర్గం చింటూ, స్వాగత్, పోచాలు, మారుతి, జైపాల్. వెంకటి ,వివేక్, అన్నారావు ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ అందజేత...

- తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్



**బెల్లంపల్లి, మే 14(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజక వర్గంలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను తిరిగి యాజమానికి అప్పగించడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామానికి చెందిన గజ్జల మహేష్‌కి సంబంధించిన మొబైల్ ఫోన్ గుర్తుతెలియని ప్రదేశంలో పడిపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మొబైల్ కు సంబంధించిన పూర్తి వివరాలను అందజేయడం జరిగిందన్నారు .మహేష్ పోగొట్టుకున్న ఒప్పో మొబైల్ ఫోన్ ను ట్రాక్ చేసి అప్పగించడం జరిగిందన్నారు. ఎవరైనా అనుకోని పరిస్థితుల్లో ఫోన్ పోగొట్టుకుంటే సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేస్తే దానిని పోలీస్ వారు తగు విచారణ చేసి ఫోన్ అసలు యజమాని కి అప్పగించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## బిజెపి నాయకురాలు నల్లుల సంగీత న్యాయవాది ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మజ్జిగ పంపిణీ



**బెల్లంపల్లి, మే 14(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి నాయకురాలు నల్లుల సంగీత న్యాయవాది ఆధ్వర్యంలో గర్భిణీలకు బాలింతలకు మజ్జిగ పంపిణీ అన్నదాన కార్యక్రమం చేశారు, ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ కరుణ సమయంలో కూడా వలస వెళ్లే వారికి మూడు క్యాంటీన్ తరపున అన్నదానం అనేక కార్యక్రమాల్లో చేపట్టామని అన్నారు.

# డయాలసిస్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

– గత ప్రభుత్వంలో వందకుపైగా నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్లు మఖ్తల్‌కు మాత్రం శూన్యహస్తం

– డయాలసిస్ సెంటర్ చేసినందుకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 14 (ప్రజా జ్యోతి):** దశాబ్దాలుగా మఖ్తల్ నియోజకవర్గానికి చెందిన 40 మందికి పైగా డయాలసిస్ బాధితులు, కుటుంబ సభ్యులు డయాలసిస్ చేసుకోవడానికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని సౌకర్యాలతో ఐదు పడగల ఉచిత డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి అన్ని వసతులతో డయాలసిస్ బాధితులకు, ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఐదు పడకల డయాలసిస్ సెంటర్ ను స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సందర్శించారు. దశాబ్దాలుగా మఖ్తల్ నియోజకవర్గంలో డయాలసిస్ తో బాధపడుతున్న బాధితులు డయాలసిస్ చేసుకోవడానికి నారాయణ పేట,మహబూబ్ నగర్ వంటి పట్టణాలకు వెళ్లే క్రమంలో వారు,వారి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను మానసిక కృంగుబాటును అర్థం చేసుకొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా దృష్టికి తీసుకు వెళ్లడంతో కోటి 40 లక్షలతో ఐదు పడకల డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరు చేసిన వెనువెంటనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో పనులు ప్రారంభించుకొని నేడు పూర్తిస్థాయి అన్ని సౌకర్యాలతో డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి వచ్చిందని,ఇకమీదట మఖ్తల్ నియోజకవర్గం ప్రజలు డయాలసిస్ సేవల కోసం నారాయణపేట లేదా మహబూబ్ నగర్ కు వెళ్లాల్సిన అవసరం లేదని పూర్తిగా మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా డయాలసిస్ సెంటర్ లో సేవలు అందుకోవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. డయాలసిస్ సెంటర్లో అయిదు పడకల సామర్థ్యంతో పేషెంట్లకు డయాలసిస్ సేవలను ప్రారంభించారు. గత జనవరిలో వైద్యారోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకున్నామని, అయితే కొన్ని సౌకర్యాలు అందుబాటులో లేక కాస్త ఆలస్యమైందని, ప్రస్తుతం పూర్తిస్థాయి అన్ని సౌకర్యాలతో డయాలసిస్ సెంటర్ సేవలను ప్రారంభించమని తెలిపారు. దీనిపై ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేశాయని, గత 10 ఏళ్లుగా మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలని ఎందుకు గత పాలకులకు ఆలోచన రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100కు పైగా నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభమయ్యాయని, రాష్ట్రంలో మొత్తం 119 నియోజవర్గాలుంటే 100కు పైగానే నియోజకవర్గాల్లో డయాలసిస్ సెంటర్ సేవలు అందుబాటులోకి రాగా మఖ్తల్ నియోజవర్గంలో మాత్రం డయాలసిస్ సెంటర్ ను గత పాలకులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. సరిహద్దు గ్రామాల్లో ఉన్న ప్రజలు గతంలో నారాయణపేట లేదా మహబూబ్ నగర్ కు వెళ్లాలంటే వందకు పైగా కిలోమీటర్లు ప్రయాణించి వ్యయా ప్రయాసలకోర్చి డయాలసిస్ సేవల కోసం చాలా ఇబ్బందులు పడేవారని అన్నారు. ఇక మీదట మఖ్తల్ లోనే డయాలసిస్ సెంటర్ సేవలు ప్రారంభంతో ప్రజల ఇబ్బందులు తొలగించామన్నారు. డయాలసిస్ సెంటర్ నిర్వహణ కోసం దాదాపు నెలకు 4 నుంచి 5 లక్షల వరకు వ్యయం అవుతుందని ఏడాదికి కనీసం 60 లక్షల రూపాయలు డయాలసిస్ సెంటర్ నిర్వహణకు ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే మఖ్తల్ లో 150 పడకల ఆసుపత్రి పనులను ప్రారంభించుకున్నామని అతి త్వరలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వైద్య ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా డయాలసిస్ సెంటర్ సిబ్బందిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినీత,మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, నేతలు చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ ,శాలంబిన్ ఉమర్, నేతలు వల్లంపల్లి లక్ష్మణ్, కావలి తాయప్ప, గాయత్రి అనిల్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, మందుల నరేందర్, వాకిటి హనుమంతు,నాగేష్, కావాలి రాజేందర్, నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవికుమార్, వాకిటి నాగరాజు, బోయ నరసింహ, సురేష్ ,నాగేందర్ , అబ్దుల్ రెహమాన్ , మెకానిక్ రాము ,రహీం పటేల్, రాఘవరెడ్డి, శంషాద్దీన్ భూత్పూర్ చెన్నయ్య గౌడ్ ,పొర్ల నరసింహ, మిస్కిన్ నాగరాజ్,మహమ్మద్ నయుం, గద్వాల రవి ,మొగులప్ప ,కృష్ణమూర్తి , అక్కల రాకేష్ ,గార్లపల్లి అశోక్ గౌడ్ ,,మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ , సివిల్ ఆస్పత్రి జూనియర్ అసిస్టెంట్ యాదగిరి ,డయాలసిస్ సెంటర్ ఆపరేటర్స్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## తరచూ దొంగతనాలతో ముమ్మరంగా పోలీస్ తనిఖీ

– మఖ్తల్ బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 14 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ పట్టణ కేంద్రంలో తరచూ జరుగుతున్న దొంగతనాలు దృశ్య అప్రమత్తమైన జిల్లా పోలీసు అధికారులు పోలీస్ సిబ్బందితో మఖ్తల్ బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మఖ్తల్ పోలీసు కానిస్టేబుల్ మహేష్ తెలిపారు. మఖ్తల్ బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రయాణికులకు ప్రజలకు సూచించారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరిదాన్యం కొనుగోలు చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల మే 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే కేంద్రాల్లో నిల్వ చేయకుండా సంబంధిత మిల్లర్లకు వెంటనే తరలించాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం ధరూర్ మండలంలోని ధరూర్,అల్వాలపాడు గ్రామంలోని ఐ.కే.పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి,ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు,రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి,కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు.గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లయ్ డీఎం కు ఆదేశించారు.ధాన్యం రవాణా పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసరమైన హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా కోసం లారీలను తగిన సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ట్యాబు ఎంట్రీ పూర్తి చేసి,రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీఎం కు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని వివరాలు రిజిస్టర్‌లో పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,సివిల్ సప్లయ్ డీఎం విమల, ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి,సంబంధిత అధికారులు, ౖతులు పాల్గొన్నారు.

## మానసిక వైకల్యం గల వారిపట్ల ప్రేమతో మెలగాలి

– ఏసిపి శ్రీరామ్ ఆర్య




**నాగర్ కర్నూల్, మే 14 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్,ఆదేశాల మేరకు బుధవారం తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగలేట్ డిఫెన్స్ కౌన్సిల్ ఏ.సి.పి శ్రీరామ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వైఫల్యం చెందిన వారి పట్ల సమాజం సహృద్భావంతో మెలిగి వారికి అన్ని రకాలుగా సహాయపడాలన్నారు.మన భారతదేశంలో వికలాంగుల హక్కుల చట్టం 2016 ను భారత పార్లమెంట్ ఆమోదించిదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టంలోని అన్ని హక్కులను అమలు చేయడం వారి బాధ్యత అని అన్నారు.వ్యక్తిగత హోదా గౌరవం స్వేచ్ఛ సొంత నిర్ణయాలు కల్పించడానికి ఎలాంటి వివక్ష చూపరాదని,వ్యక్తులలో ఉండే తేడాను వైకల్యాన్ని మనుషుల మధ్య ఉన్న తేడా మానవతాపరంగా ఉండే వైవిధ్యంలో భాగంగా చూసి అంగీకరించి గౌరవించాలని అన్నారు.వైకల్యంగల వ్యక్తులను హింసించినా,క్రూరంగా ప్రవర్తించినా,అసహ్యంగా మాట్లాడినా శిక్ష ఉంటుందని,ప్రకృతి వైపరీత్యాల నుండి ఇతర అనుకోని ప్రమాదాల నుండి వైకల్యం గల వ్యక్తులకు ఇతర వ్యక్తులతో సమానంగా రక్షణ,భద్రత కల్పించాలని,వారికి ఓటు హక్కు ఉంటుందని,వారికి సంతాన ఉత్పత్తి కుటుంబ నియంత్రణ విషయంలో తగిన సమాచారంపై అవగాహన కల్పించాలన్నారు.వికలాంగులు తమ సమస్యల తెలిపేందుకు ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను వినియోగించుకోవాలని, ఇతర సమస్యలు,సందేహాలు ఉన్నా ఉచిత న్యాయ సలహాలు,సూచనల గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 తో లబ్ధిపొందాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగ శేషు,కోర్ట్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## బార్డర్ చెక్ పోస్టుల వద్ద ఎస్సైలు ఆకస్మిక తనిఖీలు

చెక్ పోస్టల వద్ద అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించిన కృష్ణ ఎస్సై నవీద్



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 14 (ప్రజా జ్యోతి):** రబీ సీజన్లో నారాయణపేట జిల్లాలోకి పోరుగు రాష్ట్రం అయిన కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు కృష్ణ మాగనూరు పోలీస్ స్టేషన్లో పరిధిలోనీ బార్డర్లో ఏర్పాటుచేసిన కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్ ను ఎస్సై ఎస్ఎం నవీద్,ఉజ్జేలి చెక్పోస్టును ఎస్సై ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీద్ మాట్లాడుతూ చెక్ పోస్ట్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు,రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపియాలని సూచించారు. చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయ గ్రామ కమిటీ ఎన్నిక

– అధ్యక్షుడిగా గొర్ల ఆశప్ప



**నర్వ మే 14 ప్రజా జ్యోతి :** నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని సిపూర్ వాల్మీకి బోయ నూతన గ్రామ కమిటీని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగడ్డం నరసింహ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడి గా గొర్ల ఆశప్ప, ఉపాధ్యక్షుడిగా బి ఆంజనేయులు, డ్రైవర్ గోపి,ప్రధాన కార్యదర్శి గా హనుమంతు, కార్యదర్శి గా కావలి రాము, ప్రచార కార్యదర్శి కావలి రవి కోశాధికారి ఎల్లంపల్లి శేఖర్ కార్యవర్గ సభ్యులు గా కావలి ఆంజనేయులు,గొర్ల అశోక్, గొర్ల లింగప్ప,అనిల్ కుమార్,రంగప్ప,చెన్నప్ప,గడ్డంపల్లి లక్ష్మన్న తో పాటు మరో 10 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నీరజ్ గౌరవ అధ్యక్షులు ఇటుక బట్టి అంజన్న, వాల్మీకి సంఘం మండల ఉపాధ్యక్షులు కల్వాల శ్రీనివాసులు,బోయపాటి నరసింహ నర్వ మండల ప్రచార కార్యదర్శి బోయ కావలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబాన్నికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**(ప్రజా జ్యోతి )వంగూరు మే 14.**
వంగూరు మండలం తిరుమలగిరి గ్రామం చెందిన మూడ వత్ లక్ష్మణ్ అనారోగ్యంతో కొన్ని రోజులుగా బాధపడుతూ మంగళవారం నాడు సాయంత్రం.ఆరు గంటలకు మరణించడం జరిగింద వారి కుటుంబాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించి వారి కుటుంబానికి 20,000.ఆర్థిక సాయం చేయడం జరిగింది. గ్రామ ప్రజలు కడారి వెంకటయ్య కిషన్ దసురు గణేషు కడారి రవి తిరుపతయ్య గోవర్ధన్ వారి కుటుంబాన్ని పరామర్శిం చి సానుభూతి తెలియజేయడం జరిగింది

## ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా వచ్చే వరి ధాన్యాన్ని అనుమతించరాదు: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల మే14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా వచ్చే వరిధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం కేటీదొడ్డి మండలంలోని తెలంగాణ-కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టును అదనపు కలెక్టర్ నర్సింగ రావు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వాహనాల ప్రవేశ,నిష్క్రమణ రిజిస్టర్లను పరిశీలించారు.వాహనాల సమాచారం,వే బిల్లులు,వాహనాలు ఏ రాష్ట్రానికి సంబంధించినవో తదితర వివరాలను స్పష్టంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వరిధాన్యాన్ని ఏవిధంగానూ తెలంగాణ రాష్ట్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.అనంతరం నందిన్ని గ్రామంలోని ఐ.కే.పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుల ధాన్యాన్ని పరిశీలించి, సేకరణ,రవాణా వివరాలు తెలుసుకొని,సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు.డిజిటల్ తేమ మీటర్‌తో ధాన్యం తేమ శాతం పరిశీలించి,17% తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు.గన్నీ బ్యాగులు,హమాలీలు,లారీలు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.ధాన్యం కొనుగొన్న వెంటనే ట్యాబు ఎంట్రీ చేసి, రైతులకు చెల్లింపు జరపాలని అధికారులను ఆదేశించారు.తదనంతరం ధాన్యం గోదామును పరిశీలించి,ధాన్యం నిల్వ వ్యవస్థ పక్కాగా ఉండాలని,పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.నిల్వలో ధాన్యం నాణ్యతతో పాటు భద్రతా చర్యలు కూడా తప్పనిసరిగా పాటించాలని స్పష్టంగా సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,సివిల్ సప్లయ్ డీఎం విమల,కే.టీ దొడ్డి తహసీల్దార్ హరి కృష్ణ,సంబంధిత అధికారులు,రైతులు,పాల్గొన్నారు.

# పార్టీలో యూత్ కాంగ్రెస్ నాయకులకు అధిక ప్రాధాన్యత ఇస్తా..



- పార్టీ అభివృద్ధి కొరకు యువత నిస్వార్థంగా కష్టపడాలి..
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**ఆత్మకూరు, మే 14 (ప్రజాజ్యోతి) :** పార్టీలో యూత్ కాంగ్రెస్ నాయకులకు అధిక ప్రాధాన్యత ఇస్తానని పార్టీ అభివృద్ధి కొరకు యువత నిస్వార్థంగా కష్టపడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి ఆలోచన విధానం మేరకు పరకాల నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ నాయకులకు అధిక ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు జిల్లా ఇన్చార్జులు పడాల రాహుల్,అశ్విన్ రాథోడ్, ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ సూచనలతో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గా ఇన్చార్జిగా నియమితులైనటువంటి నామిండ్ల మనోజ్ కు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు టీపీసీసీ అబ్జర్వర్ మాక్స్ద్ అహ్మద్ తో కలిసి నియామక పత్రాన్ని అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీలో యువతే మంచి పదవులు పొందుతారని యువత పార్టీ అభివృద్ధి కొరకు నిస్వార్థంగా కష్టపడి పనిచేస్తే పార్టీలో బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు.సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ అరులకు అందేలా చూసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య యూత్ కాంగ్రెస్ నాయకులు వారధిగా ఉండాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను,అమలు చేస్తున్న మంచి పథకాలను చూసి ఓర్వలేక ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జఅనంతరం ఇన్చార్జిగా నియమితులైన నామిండ్ల మనోజ్ మాట్లాడుతూ నాకు ఇంచార్జి రావడానికి సహకరించినటువంటి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,జిల్లా ఇన్చార్జిలు పడాల రాహుల్,అశ్విన్ రాథోడ్,జిల్లా అధ్యక్షులు కె ఆర్ దిలీప్ రాజ్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను..



- కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా..
- 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల పదవులు
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**ఆత్మకూరు, మే 14 (ప్రజాజ్యోతి) :** ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోనని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల పదవులు లభిస్తాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. బుదవారం ఆత్మకూరు మండలం అగ్రహంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దె వద్ద గల జి ఆర్ ఎస్ ఫంక్షన హాల్ లో ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ మక్సుధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని,కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు. సమర్ధ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యతగా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017 కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# జగ్గారెడ్డి బజార్ల ఉరికించి కొడతాం-ఖబడ్దార్






- బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి.
- హెడ్ లైన్స్‌లో ఉండడం కొరకు హెడ్ లేని మాటలు మాట్లాడుతున్న జగ్గారెడ్డి.
- జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ.
- ఫ్రీడం ఫైటర్ల భూములను కొల్లగొట్టిన వ్యక్తి జగ్గారెడ్డి.
- మాజీ మేయర్ డా.టి.రాజేశ్వర్ రావు.
- క్యారెక్టర్, క్యాలిబర్ ఉన్న వ్యక్తి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే వన్నల శ్రీరాములు.
- అడ్డంగా బలిసి అడ్డదిడ్డంగా మాట్లాడొద్దు.. బీజేపీ రాష్ట్ర నేత కాళీ ప్రసాద్.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 14, ప్రజా జ్యోతి :** ఈరోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్దయాల్ నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం రోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మేయర్ డా.టి.రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే వన్నల శ్రీరాములు,పరకాల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన డా.పగడాల కాళిప్రసాద్, బిజెపి నాయకులు మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ శ్రీరాములు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు తదితరులు పాల్గొని మాట్లాడారు. కేవలం ఎమ్మెల్సీ పదవి కోసం, మంత్రి పదవి కోసం, పేపర్లో హెడ్ లైన్స్ లో ఉండడం కోసం మాట్లాడం తప్ప ప్రజల ఏరోజు కూడా మాట్లాడని వ్యక్తి జగ్గారెడ్డి అని, పదవుల కోసం, రేవంత్ మెప్పు కోసం, కెమెరాల ముందుకు వచ్చి ఈటల రాజేందర్‌ను దుర్భాషలాడుతున్నవారు మొదట తమ నాయకుడు ఇచ్చిన వాగ్దానాల గురించి మాట్లాడాలని హితవు పలికారు. ఇంకోసారి బిజెపి పై బిజెపి నాయకుల పై ఏది పడితే అది మాట్లాడితే బజార్ల ఉరికించి కొడతాం ఖబడ్దార్ అని హెచ్చరించారు.జగ్గారెడ్డి చేసిన వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకొని ఎంపీ ఈటెల రాజేందర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గం

సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్



**మరిపెడ, మే 14 (ప్రజాజ్యోతి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మభ్యపెడుతున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గమని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు.బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శాఖ సమావేశం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా, మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని స్వయాన ముఖ్యమంత్రి పదేపదే దివానా తీసే విధంగా మాట్లాడుతున్నారని,ఆయన మాటలు రాష్ట్ర ప్రజలను మోసగించే పద్ధతిలో ఉన్నాయని మధుసూదన్ ఆరోపించారు.గత ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అందులో ఆరు గ్యారెంటీలు పూర్తి చేయకుండా నిధులు లేవని బుకాయించడం ఏంటని ప్రభుత్వాన్ని నిలదీశారు. ముఖ్యంగా పేద ప్రజలు గత అనేక ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రక్రియ పూర్తిస్థాయిలో అమలు కాలేదని,ప్రభుత్వం పెట్టిన ఆంక్షలుతో అసలైన పేదలకు ఇల్లు దక్కని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా అమలు చేయాలని,లేకుంటే ప్రజా ప్రభుత్వం పై ప్రజలే తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు.

**- 19నసుందరయ్య వర్ధంతి - 20న సార్వత్రిక సమ్మె.... :** దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు ఆదర్శ కమ్యూనిస్టు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మే 19న ఘనంగా నిర్వహించాలని,అట్లాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో నాయకులు జిన్నా లచ్చయ్య,నందిపాటి వెంకన్న,బోడపట్ల రాజశేఖర్,గ్రామ కార్యదర్శి కొండ ఉప్పలయ్య కొండ ఉప్పలయ్య,భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నాయకురాలు జిన్న మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, సీనియర్ నాయకులు ఎర్ర వేంకన్న, తదితరులు ఉన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



- మే 20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి...
- సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న, బెస్త సంపూర్ణ,

**మరిపెడ,మే14(ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొచ్చిన నేపథ్యంలో దానిని నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ అఖిలభారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను బంద్ కార్మికులు, ఉద్యోగ కార్మిక సంఘాలు, జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణపిలుపు నిచ్చారు. మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రం లోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బుధవారం సార్వత్రిక సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆవిష్కరణలో దుండి వీరన్న, బెస్త సంపూర్ణ,పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్యం లో కార్మికులకు కల్పించిన హక్కులను లేకుండా కాలరాస్తుందని వారు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.గతంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్ల పేరుతో నూతన చట్టం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు పోరాడే హక్కు సమ్మె చేసే హక్కు మాట్లాడే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 8 గంటల పని దినాల నుండి 12 గంటల వరకు పెంచిందని దీంతో కార్మికుల శ్రమను దోచుకుని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని ఆరోపించారు. కార్మికుల ఐక్యతను కోల్పోయే విధంగా కార్మిక సంఘాలపై తప్పుడు అభిప్రాయాలను మోపుతూ కార్మిక సంఘాల పోరాటాలకు విలువ లేకుండా కేంద్ర ప్రభుత్వం పూనుకుందని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సిఐటియు భావించిందని పేర్కొన్నారు. దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాల ఐక్యతతో కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా మే 20న సార్వత్రిక సమ్మెకు సైరన్ మోగిందని ఈ సమ్మెలో ప్రతి కార్మికుడు ప్రతి ఉద్యోగి ప్రతి శ్రామికుడు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అసంఘటిత రంగ కార్మికులుగా హమాలీలు ఎన్నో ఏళ్ల నుండి పనిచేస్తున్న వారికి నేటి వరకు సరైన గుర్తింపు లేదని ప్రభుత్వాలు కార్మికుల పేరుతో బడ్జెట్ కేటాయించి ఆ బడ్జెట్‌ను కార్మికులకు దక్కకుండా నిధులు దారిమలిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులు ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరికుంట జ్యోతి, నాయకురాలు ఉమా,బిల్డింగ్ వర్కర్ సిఐటియు యూనియన్ అధ్యక్షులు కొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ డెలివరీకి ఓటీపీ లింక్!

## - ఆ నంబరు చూపితేనే సిలిండర్ అప్పగింత




**భీమదేవరపల్లి మే 14 ప్రజా జ్యోతి :** గ్యాస్ డెలివరీకి కేంద్ర పెట్రోలియం మంత్రిత్వశాఖ సరికొత్త నిబంధనలు తెచ్చింది. వంట గ్యాస్ ను కొంతమంది పక్కదారి పట్టిస్తున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుందనీ గ్యాస్ ఏజెన్సీ వారు తెలిపారు. గ్యాస్ ఏజెన్సీ వారు మాట్లాడుతూ ఇప్పటివరకు వినియోగదారుడు ఏజెన్సీ నంబర్కు ఫోన్ చేయడం/ యాప్/ ఆన్లైన్లో బుక్ చేసుకునే సదుపాయం ఉంది. ఆ మేరకు డెలివరీ బాయ్ విని యోగదారుని ఇంటికి సిలిండర్ తెచ్చి ఇస్తున్నారు. ఈ విధానంలో కొంతమంది వంట గ్యాస్ సిలిండ ర్లను బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారు. దీనిని గమ నించిన కేంద్ర ప్రభుత్వం ఓటీపీ విధానాన్ని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది.

**కొత్త నిబంధనల ప్రకారం..** ఇకపై సిలిండర్ రీఫిల్ బుక్ చేసుకుంటే రిజిస్టర్ చేసు కున్న ఫోన్ నంబర్కు ఓటీపీతో కూడిన మెసేజ్ వస్తుంది. సిలిండర్ డెలివరీ బాయ్కి వినియోగ దారుడు ఓటీపీ నంబర్ను ఇవ్వాలి. దానిని తన స్మార్ట్ఫోన్ యాప్లో ఫీడ్ చేసుకుని సిలిండర్ను అప్పగిస్తారు. ప్రతి గ్యాస్ కనెక్షన్దారుడు తప్పనిసరిగా తమ ఫోన్ నంబర్ను గ్యాస్ ఏజెన్సీ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి. లేనిపక్షంలో డెలివరీ సాధ్యపడదు. గ్యాస్ కనెక్షన్దారులు తమ ఫోన్ నంబర్ రిజిస్ట్రేష నకు ఈ నెలాఖరు వరకు గడువు ఇచ్చారని ఏజెన్సీ అధికారులు తెలిపారు.

# ప్రతి రైతు గుర్తింపు కార్డులు పొందాలి..



## - దామెర వ్యవసాయాధికారి రాకేష్

**దామెర, మే 14 (ప్రజాజ్యోతి) :** ప్రతి రైతు తప్పకుండా గుర్తింపు కార్డులు పొందాలని దామెర వ్యవసాయ అధికారి రాకేష్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం, ఊరుగొండ గ్రామంలో ఏఈఓ చల్లా అరుణ్ రైతు గుర్తింపు కార్డుల కోసం రైతుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేస్తుండగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి రైతు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాల సేకరణకు వచ్చిన ఏఈఓ లకు రైతులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఊరుగొండ గ్రామంలో సొసైటీలో పలువురు రైతుల విరాలను ఆన్లైన్లో నమోదు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆపధ కాలంలో అండగా ఎమ్మెల్యే నాయిని

## బాధిత కుటుంబానికి 7 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 14, ప్రజాజ్యోతి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ అన్వర్ హుస్సేన్ కుమార్తె మొహమ్మద్ నహీయా ఫిర్దోస్ కంటి సమస్యతో బాధపడుతున్న క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరతో బాధిత కుటుంబానికి రూ. 7 లక్షల ఎల్ఓసిని అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసన సభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాయినికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సెలెక్టెడ్ ఎలెక్టెడ్ సిస్టంతో పార్టీ కమిటీలో నియామకం చేయాలి

## - టీపీసీసీ అబ్జర్వర్ మక్సుధ అహ్మద్





**పరకాల, మే 14, ప్రజా జ్యోతి :** బుధవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ మక్సుధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాడర్ బేసిక్ ఎన్నికలే పార్టీకి పునాది అని,సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్యమని అన్నారు.సెలెక్టెడ్ ఎలెక్టెడ్ సిస్టంతో పార్టీ కమిటీలో నియామకం చేయాలి అన్నారు. గెలుపు గుర్రాలకే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తాం అని,క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని తెలిపారు.క్రింది స్థాయి నుండి వస్తేనే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు, గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# కంకల వాగులోపడి మహిళ మృతి



**వెంకటాపురం, మే14 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని శివాపురం గ్రామానికి చెందిన మహిళ పానెం పద్మావతి(40) మంగళవారం తెల్లవారుజామున తన ఇంటి వెనక సమీపంలో ఉన్న కంకల వాగు ఒడ్డుకు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయినట్లు మృతురాలి తండ్రి దర్ర సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,మరణానికి సంబంధించిన సరైన కారణాలను తెలుసుకొనుటకు దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

# నేడు కాళేశ్వరానికి సీఎం రేవంత్ రెడ్డి

## - సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించనున్న సీఎం
## - పటిష్టమైన ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (ప్రజా జ్యోతి) :** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించి ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారు. పుష్కర స్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్న అనంతరం త్రివేణి సంఘంలోని మొట్టమొదటిసారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నది హారతిలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలుపర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగించ నున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యాన్మయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తేవాలి

**తుంగతుర్తి, మే 14,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం



వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం మండల తాసిల్దార్ దయానందం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు పెళ్లిలు, శుభకార్యాలు, సభలు , సమావేశాలు పెట్టుకోవడానికి ఉపయోగకరంగా ఉంటదని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి ఒక కోటి రూపాయలు నిర్మించిన అంబేద్కర్ భవనని నిర్మించాలని తెలిపారు. ప్రస్తుత తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు గెలిచిన నెల రోజులకే ఆయన పేరుతో శిలాఫలకం పెట్టుకొని ఆ భవనాన్ని ప్రారంభించి గాలికి వదిలేసారని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భవనానికి విద్యుత్ సౌకర్యం, నీటి సదుపాయం, ప్రహరి గోడ నిర్మించి వెంటనే వినియోగంలోకి కోరారు. లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ బొజ్జ సాయికిరణ్ బొంకూరి మధు తడకమళ్ళ మల్లికార్జున్, బోయిని కొమరయ్య, పోతరాజు మహేష్, ఏపూరి మహేష్, కొండగడుపుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**నిడమనూరు,మే14(ప్రజాజ్యోతి):** మండలంలోని సోమవారిగూడెం గ్రామానికి చెందిన నూనె ఎల్లయ్యకు రూ.24 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైంది.



ఈసందర్భంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి వల్లభ్ రెడ్డి ,మేరెడ్డి వెంకట బాబు, కొండా శ్రీనివాస్ రెడ్డి, ముంగిశివమారయ్య, బసప్ప, నర్సింగ్ విజయ్,మేరెడ్డి జైపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి ,తదితరులు, పాల్గొన్నారు.

## సిపిఐలో పలువురి చేరిక

**రామన్నపేట మే14(ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన తెలుసూరి మల్లేశం, కూనూరు కబీర్ దాస్ నీ, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ చేతుల మీదుగా సిపిఐ పార్టీ కండువా కప్పిఆహ్వానించారు ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో నిత్యం ప్రజల పక్షాన ప్రజా గొంతుకై నినదిస్తున్న కూనమనేని సాంబశివరావు మాటలకు ఆకర్షితులై పార్టీలో పలువురు చేరుతున్నారని భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడాలని నిత్యం పేదల పక్షాన ఎర్రజెండా ప్రజా సమస్యలపై పోరాడుతుందని నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీచేస్తుందని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్,భగవంత,హాలేచ్చ యాదగిరి,హాకెల్లెం యాదగిరి,హాఊట్కూరి కృష్ణ,హాబోర్సా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా చెన్నకేశవర్

**రామన్నపేట, మే14,(ప్రజా జ్యోతి):**



జిల్లా ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా రామన్నపేటకు చెందిన షటూరియో స్టైల్ అకాడమీ జిల్లా ఉపాధ్యక్షులు అప్పం చెన్నకేశర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సమావేశంలో ఈ మేరకు ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా చెన్నకేశవరు మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి కరాటే ఫీల్డ్ లో ఉంటూ విద్యార్థినీ విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు, నేటి యువత ఇలాంటి యుద్ధ క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలని, ముఖ్యంగా విద్యార్థినిలు, ఆడపిల్లలు ఈ యుద్ధ క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించి సమాజంలో జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సునీత

**రామన్నపేట మే 14 ప్రజా జ్యోతి:**



యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన సునీతను ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర అధ్యక్షురాలు చౌదరి సాత్వికరెడ్డి సూచనతో ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ కె. సునీతను ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. సునీత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంను అమలుకు ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పిస్తూ నా వంతు బాధ్యతగా సంస్థ బలోపేతంకై కృషి చేస్తానని అన్నారు.నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కమిటీకిహా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# నల్గొండ జిల్లా కలెక్టరేట్లో 40 కోట్ల రూపాయలతో అదనపు బ్లాక్ నిర్మాణం

### 82000 చదరపు అడుగులలో నిర్మించనున్న నూతన అదనపు బ్లాక్ పనులకు భూమి పూజ

### అదనపు గదుల నిర్మాణంతో ఉద్యోగులకు అన్ని వసతులు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మే 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాలను నిర్మించిన



విషయం తెలిసిందే. నల్గొండ జిల్లాలో మాత్రం గతంలో నిర్మించిన పాత భవనంలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, పలు జిల్లా అధికారుల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరం కేవలం 250 సీట్ల సామర్థ్యంతో ఉన్నందున తరచూ నిర్వహించే పెద్ద పెద్ద సమావేశాలు, సమీక్ష సమావేశాలకు ఈ హాలు సరిపోకపోవడం, డి ఎం హెచ్ ఓ,డీ ఈ ఓ వంటి మరికొన్ని కార్యాలయాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం బయట ఉండడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తుతం కొనసాగుతున్న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ లోనే 40 కోట్ల రూపాయలతో అదనపు బ్లాకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన విషయం తెలిసింద......

ఇందులో భాగంగా గత నెల 28 న ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు అదనపు బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అయితే బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నూతనంగా నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఏప్రిల్ 28 న రాష్ట్ర రోడ్లు, భవనాలు, నీపారుదల శాఖ మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కలెక్టరేట్లో నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, 40 కోట్ల రూపాయలతో 82,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జి, ప్లస్ టు విధానంలో ఈ అదనపు బ్లాక్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ బ్లాకులో అవసరమైన



మౌలిక సదుపాయాలు, ఎలివేషన్, అత్యాధునిక డిజైన్లతో భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 250 సీట్ల సామర్థ్యం కలిగిన సమావేశ మందిరం సమీక్ష సమావేశాలకు, ఇతర పెద్ద పెద్ద సమావేశాలకు సరిపోవటం లేదని తాను ఆర్అర్బి శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అదనపు బ్లాక్ ను మంజూరు చేయడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన అదనపు బ్లాకు భవన నిర్మాణాన్ని ఎనిమిది నుండి పది నెలల వ్యవధి లో పూర్తి చేయనున్నామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి ,డిప్యూటీ ఇంజనీర్లు ఫణిజా, గణేష్, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై. అశోక్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు శాస్త్రయుక్తంగా పూజలను నిర్వహించి అదనపు బ్లాక్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

## నార్కెట్ పల్లి మండలంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు

### మండలంలోని బ్రాహ్మణ వెల్లెములలో ధాన్యం కొనుగోలు కేంద్రం, డబుల్ బెడ్ రూంల తనిఖీ

### నార్కెట్ పల్లి ఏరియా ఆసుపత్రి ఆకస్మిఖ తనిఖీ ఆసుపత్రి సేవల పట్ల సంతృప్తి

**నల్గొండ మే 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రోజువారి తనిఖీలలో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నార్కెట్ పల్లి





మండలంలో పర్యటించారు. పలు ప్రభుత్వ సంస్థలను,ప్రభుత్వ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ మండలంలోని బ్రాహ్మణ వెల్లెములలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్రానికి వచ్చిన వరి ధాన్యాన్ని, రికార్డుల నిర్వహణను, ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. మూడు, నాలుగు రోజుల్లో ఈ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు మొత్తాన్ని పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇందుకుగాను ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ను ఆదేశించారు.

అలాగే బ్రాహ్మణ వెల్లెముల ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని నల్గొండలోని రైస్ మిల్ కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యుత్ ,తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యాలన్నింటి పరిశీలించారు. పెండింగ్ పనులన్నింటిని 15 రోజుల్లో పూర్తి చేసి శాసనసభ్యుల ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ డాక్టర్ల, సిబ్బంది, పనితీరును, హాజరు రిజిస్టర్లను, మందులు స్టాక్ రిజిస్టర్ అన్నిటినీ పరిశీలించిన అనంతరం ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా ఇక్కడ సిబ్బందికి టాయిలెట్స్ లేవని టాయిలెట్స్ కావాలని, అదేవిధంగా రోగులకు బెంచీలు కావాలని విజ్ఞప్తి చేయగా జిల్లా కలెక్టర్ నిధులనుండి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, సంబంధిత సంస్థల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట మే 14 (ప్రజా జ్యోతి)**

హా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో గ్రామదేవతల కళ్యాణ మహొత్సవంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యహా పాల్గొని గ్రామ ప్రజలందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని గ్రామదేవతల దీవెనలు వెల్లంకి గ్రామం పై ఉండి గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు మంచిగా పండాలని గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని





భగవంతుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచ్ ,,ఎడ్ల. మహేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం ,ఎండి ఆమీర్ ,జిల్లా నాయకులు కన్నెబోయినహాబలరాం, నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం ,పిట్ట మహేందర్ రెడ్డి ,నాయకులు ఎడ్ల కృష్ణారెడ్డి ,ఎడ్ల రామచంద్రారెడ్డి ,వరికుప్పల బాబురావు ,పర్ని మాధవరెడ్డి, ఎడ్ల శ్రీధర్ రెడ్డి, పాశం సతీష్ రెడ్డి ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రెస్ క్లబ్ జిల్లా కార్యదర్శిగా నరేందర్

**చిట్యాల మే 14(ప్రజా జ్యోతి)**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయు డబ్ల్యూజె) అనుబంధ ప్రెస్ క్లబ్ జిల్లా కార్యదర్శిగా చిట్యాల మున్సిపాలిటీకి



చెందిన సీనియర్ జర్నలిస్ట్ పెద్ది నరేందర్ నియామకమయ్యారు.జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి బుదవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు.జిల్లా జర్నలిస్టులకు,జిల్లా కమిటీకి ఇతోధిక సేవలను అందించాలని ఈ సందర్భంగా నరేందర్ కు ఆయన సూచించారు.జిల్లా యూనియన్ ఆదేశానుసారం తాను పని చేస్తానని,నా దృష్టికి వచ్చిన పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి



చేస్తానని నరేందర్ పేర్కొన్నారు టీయుడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ జిల్లా కార్యదర్శిగా నియామకమైన పెద్ది నరేందర్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శాలువాకప్పి అభినందనలు తెలియజేశారు.జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయన్న,మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మెండే వెంకన్న,పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్ నాయకులు ఏళ్ల వెంకన్న, జక్కలి మహేష్,కూనూరు మధు,సూరేపల్లి సూర్యనారాయణ,అమరోజు వెంకన్న,మెహర్ బాబ,జిట్ట మల్లేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ,మే 14:**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాగర్ రోడ్డుకు నూతనంగా ఏర్పాటు చేసిన సీతార ఫ్యామిలీ రెస్టారెంట్ ను బుధవారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్



బాలు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, యేకుల రాజా రావు,జగదీష్, మేడ సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు బాల కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేసిన వారికి పదవులు

### అన్ని సామాజిక వర్గాల వారికే సముచిత స్థానం

**నాగారం మే 14 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే తుంగతుర్తి నియోజక వర్గ పరిశీలకులు మురళి నాయక్,శత్రు రావు అని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఏఐసీసీ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ ఆదేశాలా మేరకు తుంగతుర్తి నియోజక వర్గంలోనీ నాగారం మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మందుల సామేలును తుంగతుర్తి నియోజక వర్గ చరిత్రలోనే 52 వేల ఓట్ల మెజారిటీ తో గెలిపించారని,ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని 70 వేల పై ఓట్లతో తుంగతుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మెజారిటీ ఇచ్చారని అన్నారు.2017 నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారికి పార్టీ అన్ని సమయాలలో సముచిత స్థానం కల్పిస్తుంది అని అన్నారు.అనంతరం మండల బ్లాక్,మండల పార్టీ,గ్రామ శాఖ అధ్యక్షుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న,మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్,ఆకుల బుచ్చిబాబు,నాగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగయ్య,తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,జనతా రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,పానుగంటి నరసింహారెడ్డి,మోహన్ రెడ్డి,కొండ మల్లేష్,సోమయ్య జయమ్మ,విజయ వివిధ మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్కు అంతరాయం

**మునగాల మే 14 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలం గణపవరం ఫీడర్ లైన్ లో తగులుతున్న చెట్లను చెట్ల కొమ్మలను తొలగించేటందుకు గాను విలేజ్ మరియు అగ్రికల్చర్ పరిధిలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్కు అంతరాయం కలుగుతుందని కావున ప్రజలందరూ సహకరించాలని మునగాల విద్యుత్ ఏఈ తెలిపారు.



## మానవత్వం చాటుకున్న డ్రైవర్ కండక్టర్: డిఎం సరితదేవి





**ప్రజాజ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 14** బాన్సువాడ నుంచి హైదరాబాద్ కు ఓ ప్రయాణికుడు మంగళవారం రాత్రి బస్సులో వెళ్తున్న క్రమంలో రూ. 50 వేల నగదుతో ఉన్న బ్యాగును మరిచిపోయాడు. ప్రయాణికుడు బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవికి ఫోన్ చేయడంతో డిఎం వెంటనే స్పందించి బస్సు కండక్టర్ భీమా, డ్రైవర్ రామకృష్ణ కు ఫోన్ చేశారు. బస్సులో గాలించగా బ్యాగు దొరికింది. ఎంజీబీఎస్ లో ప్రయాణికుడికి ఫోన్ చేసి డ్రైవర్, కండక్టర్ బ్యాగ్ ను అప్పగించారు. బుధవారం డిపోలో కండక్టర్, డ్రైవర్ లకు డిపో మేనేజర్ సరిత దేవి శాలువా కప్పి సన్మానించారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 14** బుధవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ గ్రామం వార్డ్ నెంబర్ 1 లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కవట్, ముగ్గు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల కోసం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 5 లక్షలతో నిర్మించే ఈ పథకం ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని అన్నారు. అడ్లూర్ గ్రామానికి చెందిన గండ్ల హేమలత కు ఇందిరమ్మ పథకం క్రింద తనకున్న 575 స్క్వేర్ ఫీట్ ల ఇంటి స్థలంలో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. తన భర్త మరణించాడని, తన ఇద్దరు కొడుకులతో బీడీలు తయారు చేస్తూ పిల్లలను చదివిస్తున్నానని, తనకు ప్రభుత్వం నుండి ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేయడం సంతోషంగా ఉ ందని తెలిపారు. తొలుత భూమి పూజ చేసి మంజూరు ఉత్తర్వులు కలెక్టర్ అందజేశారు. పేద వర్గాల కోసం ప్రభుత్వం ఆసరా కల్పిస్తున్నాడని తెలిపారు. అర్హత ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. తొందరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని, బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మించుకున్న తర్వాత ప్రభుత్వం ఒక లక్ష తొలి విడతగా అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ పిడి జైపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**సదాశివ నగర్ (ప్రజా జ్యోతి )మే 14** గాంధారి మండల తిమ్మాపూర్ గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త ఒడ్డుల రాజయ్య భార్య ఒడ్డుల ఎల్లవ్వ మంగళవారం రాత్రి ఆకస్మికంగా మరణించిన సమాచారం తెలిసిన వెంటనే బుధవారం గ్రామానికి చేరుకొని శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చి, మనోధైర్యం ఇచ్చిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జాజాల సురేందర్ మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు ఉ న్నారు...

### దళితరత్న అవార్డు గ్రహీత

## మద్దెల భాగయ్యకు ఘనంగా సన్మానం





**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 14:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌ స్ లొ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో దళితరత్న అవార్డు గ్రహీత మద్దెల భాగయ్య ను ఘనంగా సన్మానించడం జరిగింది ఈసందర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆకుల బాబు అంబేద్కర్ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్తోల్ల గంగారం మాట్లాడుతూ అంబేద్కర్ సంఘంలో క్రియాశీలగా పనిచేస్తూ సదాశివనగర్ మండలంలో అంబేద్కర్ పూలే భావజాలం ప్రచారం చేస్తూ ఈమధ్య కాలంలోనే సదాశివనగర్లో మహనీయుల యొక్క విగ్రహాలను ప్రతిష్టాపనకు ఎంతో కృషి చేసినటువంటి మద్దెల బాలయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డుతో సత్కరించడం జరిగిందని అవార్డుతో పాటుగా పారితోషకం కూడా ఇవ్వాలని,ఇంకా అనేక అవార్డులు పొందాలని అంబేద్కర్ సంఘం తరఫున ప్రత్యేకంగా భాగయ్యను అభినందిస్తూ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. అనంతరం దళిత రత్న అవార్డు గ్రహీత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు సీనియర్ నాయకులు చెప్పినటువంటి ఆలోచన విధానంతో పనిచేయడం జరిగిందని, నేను చేసిన ఫలితానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు దళితరత్న అవార్డు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా నాకు అవార్డు రావడానికి కృషి చేసినటువంటి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు అంతేకాకుండా నాకు దళితరత్న అవార్డు వచ్చినందుకు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నన్ను సన్మానించినందుకు అంబేద్కర్ సంఘం నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

### గోదాం నిర్మాణానికి ఎల్లారెడ్డి


## ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన



**సదాశివ నగర్( ప్రజా జ్యోతి) మే 14** గాంధారి మండలం పేట్ సంగేమ్ గ్రామంలో ఈరోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.13 లక్షల నిధులతో నిర్మించనున్న 150 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, "రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోదాముల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఈ గోదాం గ్రామ స్థాయిలో అనేకమంది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గాంధారి ఏఎంసి చైర్మన్, గాంధారి టౌన్ అధ్యక్షులు, పేట్ సంగేమ్ గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధి చిన్నారికి ఏ పాజిటివ్ రక్తం అందజేత

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు




**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 14.** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రానికి చెందిన కార్తీక్ (8) చిన్నారికి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఏ పాజిటివ్ రక్తం అవసరం అని వారి కుటుంబ సభ్యులు సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ ద్వారా అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలో 200 మంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారికి ప్రతి 15 రోజులకు యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి వారి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసమే మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని వేసవికాలం కావడంతో కావలసిన రక్తం దొరకకపోవడంతో వారి ప్రాణాలకే ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 14** బీబీపేటమండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల 2000 2001 %ూాజ% బ్యాచ్ వారు అందరూ కలిసి ఒక పండగ వాతావరణం సృష్టించుకుని సంతోషంతో కలుసుకున్నారు. తమకు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి వారితో గడిపి క్షణాలను స్మరించుకున్నారు.ఒకరి గురించి ఒకరు తెలుసుకొని సాధకబాదకల గురించి చర్చించుకున్నారు. ఆ తర్వాత ఆటపాటలతో గడిపారు. ఇలా ఇన్ని సంవత్సరాలకు కలుసుకోవడం చాలా ఆనందం గా ఉందని వారు తెలియజేశారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 14:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ వాటర్ వర్కర్స్ కార్మికులు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె 20న విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె భారతదేశం మొత్తంలో కార్మిక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వము చిన్నచూపు చూస్తుందని కార్మికులకు కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీవో ప్రకారం స్కిల్ అండ్ అన్ స్కిల్ కార్మికుల కనీస వేతనాలు ఇవ్వాలని శానిటేషన్ కార్మికులకు సబ్బులు నూనె బ్లౌజులు నిత్యవసర సరుకులు నెలకు కనీస జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని అనారోగ్యానికి గురవుతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఈఎస్ఐ హాస్పిటల్ కామారెడ్డి లో లేనందున కార్మికులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో 26 వేల వేతనాన్ని ఇవ్వాలని లేనియెడల ఈనెల జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా దేశము రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు సమ్మె నిర్వహిస్తామని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వము కార్మికులకు కార్మిక చట్టాలను వర్తింపజేయాలని కార్మికులు కనీసము 8 గంటలకన్నా ఎక్కువ పని చేయడం వల్ల అనారోగ్యాల గురవుతున్నారని అట్లాగే కామారెడ్డి మున్సిపల్ విస్తీర్ణంలో వార్డులు ఎక్కువ నందున కార్మికుల సంఖ్య మాత్రం తక్కువ ఉండడం వల్ల ముగ్గురి కార్మికుల పని ఒక కార్మికుడు చేయడం జరుగుతుందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గారు దృష్టిలో ఉంచుకొని నూతనంగా కార్మికుల నియమించాలని బకాయిగా ఉన్నటువంటి మూడు నెలల 4 నెలల జీతాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మికులు అద్దె కిరాయిలు కిరాణా సామాను స్కూల్ ఫీజులు ఇతర సమస్యలతో బాధపడుతున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నెల వేతనాలు ఇవ్వాలని కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ మున్సిపల్ కార్మికులకు బకాయి ఉన్నటువంటి పిఎఫ్ ఈఎస్ఐ ఏరియర్స్ ను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజు పాల్గొన్నారు కామారెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ పట్టణ అధ్యక్షులు నర్సింగరావు ఏ రాజు జి రాజు ఆర్ లక్ష్మణ్ కె సాయి నాగరాజు బి గంగాధర్ జి భాస్కర్ పిట్ల శ్రీనివాస్ రాజు గౌస్ ఎన్ స్వామి శేఖర్ సత్యం సాయిలు నారాయణ ఖలీమ్ మొద్దీన్ శ్రీనివాస్ రాజు సార్వత్రిక సమ్మె పోస్టర్ల ఆవిష్కరణలో కార్యక్రమంలో పాల్గొన్నారు. పి బాలరాజ్ ఏఐటియుసి కామారెడ్డి జిల్లా కార్యదర్శ

## సామాన్యుడిలా ఎమ్మెల్యే తోట



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 14** ఆయన ఓ ప్రజా ప్రతినిధి. హంగు ఆర్భాటం వారి సొంతమని ప్రజల్లో ఓ నానుడి. దానికి విరుద్ధంగా ఓ ఎమ్మెల్యే సామాన్యుడిలా ప్రజలతో మమేకమవుతున్నారు. ఆయనే జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు బుధవారం బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని సాయి టి పాయింట్లో తన వాహనం ఆపారు. హొటల్లో కూర్చుని అక్కడున్న వారితో సరదాగా కబుర్లు చెబుతూ కొద్దిసేపు ఉల్లాసంగా గడిపారు. హొటల్లోనే ఉ న్న పిడిఏ ఎస్ యు నాయకులు ఎన్. బాలరాజ్, టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ ఎమ్మెల్యేతో కొద్దిసేపు ముచ్చటించారు. బిచ్కుంద మండల కేంద్రంలో ఆర్టీసీ బస్ డిపో ప్రారంభిం చాలని విన్నవించారు. ఇక్కడ బస్సు డిపో ప్రారంభించి నట్లయితే జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని, విద్యార్థులకు సౌలభ్యంగా ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే కూడా సానుకూ లంగా స్పందించారు. బస్సు డిపో ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సామాన్యుడిల చిన్న టీ పాయింట్లో టి సేవించి, ప్రతి ఒక్కరినిమర్యాదపూర్వకంగా పలకరించడంతో స్థానికులు హ ర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 14** బిబిపేట మండలంలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారికి ముగ్గు పోయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ముగ్గు పోసి వారికి ప్రభుత్వం నుండి పొందే ఐదు లక్షల రూపాయలను సద్వినియోగం చేసుకోగలరని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్ ఏపీఓ అబ్బా గౌడ్ బిబిపేట గ్రామ సెక్రెటరీ రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, బిబిపేట్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ మాజీ కోఆప్షన్ నెంబర్ ఆసిఫ్ సీనియర్ నాయకులు భూమా గౌడ్ తోట రమేష్ మండల అధ్యక్షుడు మల్లు గారి మహేష్ కారోబార్ సిద్ధ రాములు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా శ్రీ భూలక్ష్మి

## మాత పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్టాపన



**బీబీపేట ప్రజా జ్యోతి మే 14** బీబీపేట మండల్ ఉప్పరపల్లి గ్రామంలో మూడవరోజు బుధవారం ఉదయం 9 గంటల 14 నిమిషాలకు అనురాధ నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుముహూర్తంన వేద పండితులచే యంత్ర ప్రతిష్ట విగ్రహస్థాపన, ప్రాణ ప్రతిష్ట, నేత్రోల్మలను, దృక్బలి, అష్ట దిక్పాలక బలి,, గ్రామ బలి, పూర్ణాహుతి చేయడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భద్రకాళి వీరభద్ర సమేత కళ్యాణం

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):
మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో మంగళవారం నుండి శ్రీ భద్రకాళి వీరభద్ర సమేత ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజు కళ్యాణ మహోత్సవం పచ్చని పందిట్లో వేద పండితుల మంత్రోచ్చారణలతో డోలు సన్నాయి బ్యాండ్ మేళాలతో కనులవిందుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సిలారపు దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. మంత్రిని పూర్ణకుంభంతో అర్చకులు ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్ ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, డి ఎం హెచ్ ఓ, అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, మండల ఎమ్మార్వో తులసి రామ్ నాయక్, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ సత్యనారాయణ,



జిల్లా ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మాన్ కిషన్ సుబేదార్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ యూసఫ్, మండల మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మండల కో ఆప్షన్ నెంబర్ మజార్, జోగిపేట మార్కెట్ డైరెక్టర్ సంగమేశ్వర్, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపయ్య , విట్టల్ గౌడ్ ,భక్తుల కిషోర్ ,రాజు, సాగర్, కంకర భరత్ భూషణ్,చీలపల్లి రవిశంకర్, కంకర చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిని మించిన దైవం లేదు

### భక్తిశ్రద్ధలతో రుద్రయజ్ఞం వైభవంగా లింగ ప్రతిష్టాపన

జహీరాబాద్, మే 14( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం జన్మనిచ్చిన తల్లికి మించిన దైవం లేదని, నవ మాసాలు మోసి కనీ, పెంచిన తల్లి ప్రేమ ముందు ఏదీ సాటి





రాదని బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు మహామండలేశ్వర్ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్, మహంత్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం ఆశ్రమం లో ప్రతినెల నిర్వహించే లక్ష జప యజ్ఞం, మహా రుద్రయజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యా వచనం, మండపారాధన, యాగశాల ప్రవేశం నిర్వహించిన అనంతరం లక్ష జప యజ్ఞం, మహా రుద్ర యజ్ఞం ప్రారంభించి 12:45 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. అనంతరం కక్కర వాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా దత్తగిరి ఆశ్రమ చారిటబుల్ ట్రస్ట్, రామలింగేశ్వర దేవస్థానం కమిటీ సభ్యులు అన్నదానం, మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేశారు.

# పది ఫలితాల్లో వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

- ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మెదక్ ఎంపీ రఘునందన్
- జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ

వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 14
2025 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చూపినందుకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,మెదక్ ఎంపీ రఘునందన్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వారు హృదయపూర్వకంగా అభినందించారు.జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల నుండి గుంటుకు భావన(564 మార్కులు), హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్(553 మార్కులు), జగ్గా శ్రీ చరణ్(551 మార్కులు), హనుమాద్రి పావని(550 మార్కులు) విద్యార్థిని విద్యార్థులను వారు సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు నిరాశ పడకూడదని, ఇది ఓ దశ మాత్రమేనని, ప్రయత్నాలు కొనసాగిస్తే విజయం తప్పదని అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులను త్వరలో నిర్వహించే పరీక్షకు సన్నద్ధం చేయాలని అందుకు సరైన చర్యలు చేపట్టాలని సూచించారు.
మండల స్థాయిలో 550 మరియు 550 మార్కుల కంటే ఎక్కువగా వచ్చినటువంటి నలుగురు విద్యార్థులు మా పాఠశాలలకే చెందడం సంతోషదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియజేశారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పేరు తీసుకుని రావాలని మండల విద్యాధికారి యాదగిరి సూచించారు.అనంతర%శీ% అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీనివాసరావు వ్యాయామ ఉపాధ్యాయులు మరియు కే. అర్చన తెలుగు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

### సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ విడుదల

జహీరాబాద్, మే 14( ప్రజా జ్యోతి న్యూస్ )




20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికు లందరూ పాల్గొనాలి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దుచేయాలి కార్మిక వ్యతిరేక విధానా లను, లేబర్ కోడ్స్ ను నిరసిస్తూ, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న దేశ్ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ కోరారు. ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మికులకు గుండె కాయ లాంటి కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల ను తీసుకురావడం దారుణమని లేబర్ కోడ్లతో కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని ఈ లేబర్ కోడ్లు కేవలం పెట్టబడు దారులకు అను కూలంగా ఉన్నాయని అన్నారు. పెట్టుబడి దారులకు కొమ్ము కాయడానికి, పెట్టబదిదారుల లాభాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ల రద్దుకు జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మహేంద్ర %డ% మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్ వివిధ పరిశ్రమల సీఐటీయూ యూనియన్ల నాయకులు కనక రెడ్డి, గణేష్ నరేష్, శేఖర్, రాజు, తదితరులున్నారు.

# వీరభద్రుడికి అభిషేకం చేసిన మఠం బిక్షపతి

టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి):

మండలంలోని బొడ్మట్ పల్లి గుట్టపై వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేడుకలకు రాష్ట్ర మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి పాల్గొన్నారు. స్వామివారికి అభిషేకము అర్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ తరపున శాలువాతో సన్మానించి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు



ఘటంగారి ఈశ్వరప్ప , భవాని సాయిబాబు, కలాలి రాజు గౌడ్, కంకర కృష్ణ, కంకర విఠల్, కాసాల కృష్ణ ,కంకర రాములు, నరేష్ చారి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల నూతన తాసిల్దారుగా వచ్చిన కృష్ణమోహన్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపోల్హామే 14 ప్రజా జ్యోతి
రాయపోల్ మండలానికి నూతన తహసీల్దారుగా కృష్ణమోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజమల్లు బదిలీపై రావడంతో యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సింగం శశికాంత్ అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణమోహన్, ఆర్ ఐ లకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తహసీల్దారుగా పనిచేసిన శ్రీనివాస్, ఆర్ఐ గా పనిచేసిన భాను ప్రకాష్ బదిలీపై కలెక్టరేట్ వెళ్లారు. అలాగే కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో పనిచేసిన కృష్ణమోహన్ రాయపోల్ నూతన తహసీల్దారుగా,ఆర్ఐ గా రాజమల్లు బదిలీపై వచ్చారని వారిని యూత్హా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. మండలంలోని రైతులు, విద్యార్థులు సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ మండల ప్రజలకు అధికారులు ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులు రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంగరి దయాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి ఇంద్రకరణ్, నాయకులు లక్ష్మా రెడ్డి, మాజీ ఎంపిటిసి కొత్తపల్లి స్వామి,గుంటి నర్సింలు, స్వామి, పాపని ఆంజనేయులు,దుర్గ ప్రసాద్, నరేష్, కుమార్,స్వామి,మన్నె నరేష్,తుడం నర్సింగరావు, స్వామి,తిరుడి స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు వరం లాంటిది: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

### నారాయణఖేడ్ నియోజకవర్గానికి 30 కొత్త బస్సులు మంజూరు

నారాయణఖేడ్:
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఒక వరం లాంటిదని నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోలా సంజీవరెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ బస్ స్టాప్ వద్ద 30 కొత్త బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గత పదేళ్లుగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఒక్క కొత్త బస్సు కూడా రాలేదు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, నా విజ్ఞప్తిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి ఇప్పటివరకు 30 బస్సులను మంజూరు చేశారు. భవిష్యత్తులో మరిన్ని బస్సులు కూడా రాబోతున్నాయి" అని తెలిపారు. డ్రైవర్ల కొరత అంశాన్ని కూడా ప్రస్తావించిన ఎమ్మెల్యే, ప్రస్తుతానికి పదిమంది డ్రైవర్లను నియమించారని, అవసరాన్ని



దృష్టిలో ఉంచుకుని మరిన్ని నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆర్టీసీ బస్సుల సేవలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కోరారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రధాన రూట్లపై బస్సులు నడిపే చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ప్రారంభోత్సవ అనంతరం ఎమ్మెల్యే బస్ స్టాప్ నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు నూతన బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, తాహెర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

### బాలసాధనంలో అనాధ పిల్లలతో కలిసి జరుపుకున్న వేడుక

నారాయణఖేడ్:
నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తన జన్మదినాన్ని బుధవారం మున్సిపల్





పట్టణంలోని బాలసాధనంలో అనాధ పిల్లల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే, వారితో ఆనందంగా గడిపారు. పిల్లల విద్యాభివృద్ధి మరియు వినోదం కోసం తన స్వంత ఖర్చులతో బాలసాధనానికి %ూజుణ% టీవీని డొనేట్ చేశారు. అదనంగా, పిల్లల ఉపయోగానికి నాప్కిన్స్ కూడా అందజేశారు. పిల్లలు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందించిన బహుమతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అనంత స్వరూప్ శేట్కర్, మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కౌన్సిలర్లు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, తాహెర్ అలీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సత్యం సెట్, మాణిక్ ప్రభు, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరదరాజ స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

మర్కూక్ మే 14(ప్రజాజ్యోతి )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజ పురంలో



బుదవారం శ్రీ వరదరాజ స్వామిని దర్శించుకున్న మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఆలయ నిర్మాణానికి 10వేలు విరాళం అందజేశారు అనంతరం పుష్ప రథోత్సవం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్, మాజీ జడ్పీటీసీ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, లక్కాకుల నరేష్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ ప్రొద్దుటూరు బాలకృష్ణ,తుమ్మ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామ గౌడ్

రాయపోల్ మే 14 ప్రజా జ్యోతి.
గ్రామాల్లో నిరుపేద వధువులకు పుస్తె మట్టలు అందిస్తూ తన తోచిన విధంగా సహాయం అందిస్తున్నాడు.రాయపోల్ మండలంలోని మంతూర్ గ్రామానికి చెందిన తాళ్ల బాలయ్య.



ద్వితీయ పుత్రిక అనూష పెళ్లికి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల రామ గౌడ్ బుధవారం పుస్తే మట్టెలను అందజేశారు. మంతూర్ గ్రామంలో పాల రామ గౌడ్ ఇప్పటికే నలుగురు నిరుపేద వధువులకు పుస్తె మట్టెలను అందించారు. ప్రతి సంవత్సరం నిరుపేద వధువులకు పుస్తె మట్టెలను అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా పాల రామ గౌడ్ తెలిపారు. రామ గౌడ్ చేపడుతున్న పేదల వధువులకు పుస్తె మట్టెలను అందించడం పట్ల గ్రామస్తులు. పలు గ్రామాల ప్రజలు రామ గౌడ్ ను అభినందిస్తున్నారు. కార్యక్రమంలో పట్నం యాదగిరి ఈరమైన యాదగిరి మల్లేశం చందు సాయిరెడ్డి బంగారం రవి దండు బిక్షపతి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

సిర్గాపూర్ మే 14(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో శివాజీ కూడలి వద్ద బుధవారం నాడు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి జన్మదినం




సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డిని శాలువా పూలమాలతో సన్మానించి కార్యకర్తలు స%శీ%బరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, ఎంపీటీసీ పిరప్ప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ సెట్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను అందజేత

### క్రీడ అధికారి డి వై ఎస్ ఓ దామోదర్ రెడ్డి

వెల్దుర్తి ప్రజా జ్యోతి మే 14
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా
వెల్దుర్తి ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమ్మర్





క్యాంప్ ని బుధవారం మెదక్ జిల్లా యువజన క్రీడ అధికారి డి వై ఎస్ ఓ దామోదర్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు క్యాంపులో ఏం నేర్చుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మరియు సీనియర్ బాల్ ప్లేయర్ సాకలి ఆంజనేయులు, సంతోష్ పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాడం లేదు



- గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం,
- సర్పంచులు లేక గ్రామాలలో కుంటుపడుతున్న అభివృద్ధి,
- మాజీ కో ఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హాఫీజ్,

**ధారూర్ మే 14(ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం కులగణన పేరుతో గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపీటీసీ ఓటమి భయంతోనే నిర్వహించడం లేదని మాజీ కో ఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హాఫీజ్,అన్నారు.గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికలు జరపకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సర్బంచుల పదవీకాలం ముగిసి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఎన్నికలు జరిపించకపోవడం విచారకరమన్నారు.కుల గణన సాకుతో కాలయాపన చేయడం మంచిది కాదని,స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.¯ కసిఆర్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేవని అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధైర్యం సరిపోవడం లేదని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని అన్నారు.

## భూ భారతి రెవెన్యు సదస్సులో 21 ఫిర్యాదులు

**ధారూర్ మే 14(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కేరెల్లి కుక్కింద, మునుర్ సోమారం గ్రామాలలో బుధవారం నాడు నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 21 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సాజిదాబేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గురువారం మండల పరిధిలోని మోమిన్ కలాన్,మోమిని కుర్దు, అంతరం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ఆ గ్రామాల ప్రజలు భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

### అత్యంత పారదర్శకంగా

## సంక్షేమ పథకాల అమలు

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- 190 మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ
- రూ.1 కోటి 90 లక్షల 22వేల 40 రూపాయల విలువైన చెక్కుల పంపిణీ
- పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని వెల్లడి..



**నందిగామ, మే 14 (ప్రజా జ్యోతి) :** అత్యంత పారదర్శకంగా ప్రభుత్వంం క్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం ఎంపీడీఓ సమావేశ మందిరంలో బుధవారం ఫరూఖ్ నగర్ మండలం వివిధ గ్రామాలకు చెందిన షాద్ నగర్ మున్సిపాలిటీ చెందిన 190 మంది లబ్ది దారులకు 1 కోటి 90 లక్షల 22వేల 40 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్ని నిధులైన ప్రభుత్వం ఖర్చు చేయడానికి వెనుకాడ బోదని అన్నారు. ఉచిత కరెంటు ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు సిలిండర్ సన్న బియ్యం పంపిణీ తదితర మహత్తర కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిధులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని వివాహ ఖర్చులు కలిసి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫరూఖ్ నగర్ తహశీల్దార్ పార్థ సారది, డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ సింగ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, నేతలు అగ్గనూర్ బస్వ%ళి%, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, బాలరాజు గౌడ్, శ్రీనివాస్, కొప్పునూరి ప్రవీణ్, రాజు, శ్రీశైలం, సుదర్శన్, అశోక్, సురేష్ గౌడ్, దిలీప్, గంగమోని సత్తయ్య, యాదయ్య,లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి



### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ధారూర్ మే 14(ప్రజా జ్యోతి) :** భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తులను స్వీకరించి నూతన చట్ట ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అన్నారు,బుధవారం నాడు గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి సదస్సులో పాల్గొన్నారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు.ప్రజలు భూ భారతి సదస్సులో దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ ప్రతీక్ జైన్,అన్నారు.భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భూ సమస్యల సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా నుండి ధారూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన నేపథ్యంలో భూ సమస్యలు ఉన్నవారు ఈ సదస్సులో పాల్గొనాలని దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని గతంలో తాహ సిల్దార్,ఆర్డీవో,లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లవలసి వచ్చేదని ప్రస్తుతం స్వయంగా మీ మీ గ్రామాలకి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం క్రింద రైతులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రెవెన్యూ బృందాలను ఆదేశించారు.భూభారతి పైలట్ ప్రతిపాదికల వచ్చిన దరఖాస్తులను తూచా తప్పకుండా పాటిస్తూ నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించవలసి ఉంటుందనిఅన్నారు. రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలెక్టర్ సమావేశమై భూభారతి దరఖాస్తుల పరిశీలన విచారణ అంశాలపై మార్గ నిర్దేశం చేశారు. గ్రామంలో నిర్వహించిన సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా సమగ్రంగా పరిశీలించాలని హితవు పలికారు.ప్రభుత్వ మార్గదర్శకాలు భూభారతిలోని నిబంధనాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉన్నప్పుడే తప్పిదాలకు తావు లేకుండా పరిశీలన విచారణ ప్రక్రియలను నిర్వహించగలుగుతారని అన్నారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులు వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చట్టాన్ని ప్రవేశపెట్టినందువలన ఎలాంటి ఆరోపణలు ఎలాంటి విమర్శలకు తావు లేకుండా విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. పైలట్ ప్రతిపాదికన నిర్వహించిన సదస్సులు కావడం వల్ల అందరి దృష్టి కేంద్రీకృతం అయి ఉంటుందని ఏ చిన్న అవకతవకలకు తావు కల్పించిన కల్పించిన ప్రభుత్వ యంత్రాంగానికి రెవెన్యూ శాఖకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఒత్తిళ్లు ప్రలోభాలకు తల్లోగకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ హితవు పలికారు.కావాలని తప్పిదాలకు తావు కల్పిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున ప్రతి దరఖాస్తులు ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని దరఖాస్తుదారుడు తిరిగి అప్పీల్ కు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధనలు మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలని కలెక్టర్ సూచించారు.క్షేత్రస్థాయి పరిశీలన విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరూ సంయమానంతో వ్యవహరించాలని అన్నారు. సాదా బైనామాలు,పిఓటి దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన సాధారణ విచారణలు మాత్రమే జరపాలని హైకోర్టులో స్టే తొలగిన మీదట ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదా బైనామా పిఓటిలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.ఒకే దరఖాస్తులో ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ దేనిది దానికి వేరువేరుగా విచారణ జరపాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియ చేపట్టిన వారం రోజుల్లో పూర్తిచేయాలని క్షేత్రస్థాయి విచారణలో జాప్యానికి తావు లేకుండా సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత గడువులోపు దరఖాస్తుల పరిశీలన విచారణలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర,తహసీల్దార్లు షాజిదా బేగం,దీపక్,నెమత్ అలి, డిప్యూటీ తాసిల్దార్ విజయేందర్,ఆర్ఐ స్వప్న, రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు ప్రత్యేక పాలన.....?



- పడకేసిన పారిశుధ్యం,
- కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత,
- అదనపు బాధ్యతలతో అవస్థలు,
- కష్టాల పాలవుతున్న పంచాయతీ కార్యదర్శులు





**ధారూర్ మే 14(ప్రజా జ్యోతి) :** పల్లెల్లో ప్రత్యే క అధికారుల పాలన పడకేసింది.పాలకవర్గాల గడువు ముగియ డంతో,ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనతో నెట్టుకొస్తున్న పంచాయతీల్లో కొత్త చిక్కులు తప్పడం లేదు. అసలే ఉన్న సమస్యలతో కొట్టుమిట్టా డుతున్న గ్రామాల్లో ఒక్కో అధికారికి మూడు, నాలుగు పంచాయతీల నిర్వహణ బాధ్యతలు అప్ప గించడం,వారు చుట్టపు చూపు గా పల్లెల్లో పర్యటనలు చేస్తుండ డంతో సమస్యల చిట్టా అంతకం కతూ పేరుకుపోతోంది.ప్రధానం గా తాగునీటి సమస్యలతో ప్రజల కు ఇబ్బందులు తప్పడం లేదు.మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలు రోజుల తరబడి పరిష్కారం లేక పోవడం,పాడైన చేతిపంపులు నెలల తరబడి మరమ్మతు చేయ కపోవడం, పారిశుధ్యంపై పర్యవే క్షణ కొరవడటం వంటి సమస్యలతో పంచాయతీలు విలవిల్లాడు తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు విధుల భారంతో వా రానికోసారి కూడా అటువైపు క న్నెత్తి చూడకపోవడంతో, చాలా వరకు పంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.వికారాబాద్ జిల్లాలో 565 ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.జనవరిలో గ్రామాల్లో పాలకవర్గాల గడువు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం చుట్టింది.పెద్ద పంచాయతీలకు మండల అధికారులు,చిన్న పంచాయతీలకు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందిని ప్రత్యేక అధికారులుగా నియమించి పాలన సాగిస్తున్నారు. ప్రత్యేకాధి కారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లో ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోతున్నాయి.ఎక్కువగా గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.మిషన్ భగీ రథ పైపులైన్లు చాలాచోట్ల లీకై నీటి సరఫరా జరగడం లేదు.గ్రామాల్లో బోర్లు పాడైపోయాయి వాటిని బాగు చేయించే జలాలు అడుగంటి చేతి పంపులుకాలిపోతున్నాయి.పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది.ము రుగు కాల్వల శుభ్రత కూడా ఏ మాత్రం బాగా లేకుండా పోయింది.గ్రామాల్లో చెత్త సేకరణకు గతంలో ట్రాక్టర్లు కొనుగోలు చేశారు.నెల వారీ ఈఎంఐలు భారంగా మార రాయి.ట్రాక్టర్లు మరమ్మతు వస్తే,చేయించేందుకు వారాల తరబడి సమయం పడుతోంది. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు నీళ్లు పోయకపోవడంతో ఎం డిపోతున్నాయి. హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు నర్సరీలు పెంచుతున్నారు. ఈ వన ర్సరీల సంరక్షణ సక్రమంగా సాగడం లేదు.కేంద్ర ప్రభుత్వ నిధులు లేక రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేక పోవడంతో పంచాయతీ కార్యదర్శులు తిప్పలు పడుతున్నారు.పాలకవర్గం ఉన్న సమయంలో అప్పో సప్పో తెచ్చి గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పూనుకునే వారు.బిల్లులు మం జూరైనప్పుడు తీసుకునేవారు. కానీ,ఇప్పుడు పంచాయతీల్లో నిధులలేమి లేకపోవడంతో అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రత్యేక అధి కారుల పాలనలో రాజకీయ జోక్యం మితిమీరింది.గ్రామాల కు మంజూరైన పనుల్లో రాజకీ య పార్టీల నాయకుల జోక్యం పెరిగిపోయింది.ఆయా పనులకు సంబంధించి ఒత్తిళ్లు తప్పకపోవడం వల్ల అధికారులు మౌనంగా ఉంటున్నారు.దీంతో గ్రామాలలో ప్రభుత్వం నుండి రావలసిన మెయింటెనెన్స్ డబ్బులు రాక గ్రామాల్లో ఉన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకొస్తున్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**ధారూర్ మే 14(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని గటేపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రని బుధవారం నాడు పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండాప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకుగాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు.రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి సెంటర్ నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో జాప్యం జరుగకూడదన్నారు. కొనుగోళ్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు,హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మిల్లుల వద్ద మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తూ దాదాపుగా తుది దశకు చేర్చారని,ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని హితవు పలికారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సంబంధిత అధికారులు,రైతులు తదితరులు ఉన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి విద్యారణ్య పూరిలో స్థల పరిశీలన...





- 200 కోట్లతో త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతాం - ఎమ్మెల్యే టిఆర్ఆర్
- స్థల పరిశీలనలో పాల్గొన్న టిజి డబ్ల్యూఐడిసి అధికారులు, ఎమ్మెల్యే టిఆర్ఆర్

**పరిగి, మే 14 : (ప్రజాజ్యోతి) :** పరిగి మునిసిపాలిటీ పరిధిలోని విద్యారణ్య పూరి (తుంకుల్ గడ్డ)లో 200 కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తోపాటు టిజి డబ్ల్యూఐడిసి ఎండి గణపతి రెడ్డి స్థల పరిశీలన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాల, మతాలకు సంబంధించిన విద్యార్థులు ఒకే పాఠశాలలో చదవాలని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలని లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం పూర్తి చేసి విద్యాసంవత్సరం ప్రారంభించాలనే లక్ష్యంతో ఇప్పటికే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలలో పనులు ప్రారంభమయ్యాయని, ముఖ్యమంత్రి పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్తు తరాలను తీర్చి దిద్దాలని ప్రధాన లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లు నిర్మిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గానికి సంబంధించి తుంకలగడ్డ విద్యారణ్యపూరిగా పేరుగాంచి అన్ని రకాల పాఠశాలలు కళాశాలలు ఉన్నటువంటి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల నిర్మాణానికి కావలసిన స్థలం అలాగే వసతులను సంబంధిత శాఖ ఎండి గణపతి రెడ్డి తోపాటు స్థానిక ఎమ్మార్వో సర్వేయర్లతో కలిసి స్థల పరిశీలన చేశారు త్వరలో కావలసినంత స్థలాన్ని సేకరించి పాఠశాల నిర్మాణం చేపడుతామని తెలిపారు.

## రాష్ట్ర సరిహద్దు వద్ద నిఘా మరింతగా పెంచాలి


- రాష్ట్ర సరిహద్దులు దాడుతున్న వారి ధాన్యంపై నిఘా పెంచాలి
- కొత్లాపూర్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఎస్పీ - అక్రమ పశువుల రవాణాపై ద్రుష్టి పెట్టాలి
- పోలీసులను ఆదేశించిన ఎస్పీ నారాయణరెడ్డి



**తాండూర్ మే 14 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పిస్తూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం తీసుకువస్తున్నారని అనుమానాలపై మరింతగా నిఘా పెంచాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పోలీస్ శాఖను ఆదేశించారు. బుధవారం రోజు తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివార్లో ఏర్పాటు చేసిన భాదర్ చెక్ పోస్ట్ ను తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి తో కలిసి జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కరన్ కోట్ పోలీస్ లను ఆదేశించారు. అక్రమంగా తరలిస్తున్న వరి ధాన్యాన్ని గుర్తించేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే రాత్రి వేళల్లో మరింతగా నిఘా పెంచాలని సూచించారు. ధాన్యం తరలింపుకు సంబంధించిన సరైన రికార్డులు అనుమతి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని సూచించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బిల్లులు ఇతర సంబంధిత పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. అక్రమార్కులకు సహకరించే ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ తనిఖీ కేంద్రాల ఏర్పాటు వల్ల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.అదేవిధంగా రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా పశువులను అక్రమంగ తరలించే రవాణాపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పండుగ సమయంలో అక్రమ రవాణా జరగకుండా నిరోధించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. చట్ట ప్రకారం మాత్రమే పశువుల రవాణా జరగాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గుర్తు చేశారు. ఇట్టి తనిఖీ బృందం లో తాండూర్ రూరల్ సిఐ నగేష్, కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రక్త దానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలి

- 8వ సారి రక్త దానం చేసిన కేవీపీస్ నాయకుడు - ఉప్పలి మల్కయ్య



**తాండూర్ మే 14 ప్రజాజ్యోతి :** అడగందే అమ్మయినా బువ్వ పెట్టది అనే నానుడి సమేత నేటికీ గుర్తుకొస్తుంది. ఆపత్కాలంలో ఉన్న సమయంలో సమాజ సేవలో ఉన్న వ్యక్తులను కూడా సంప్రదించడంతో ఏదో ఒక రకమైన సహాయ సహకారాలు ఉంటాయనే దానికి ఇదే నిదర్శనం.యాలాల మండల కేంద్రానికి చెందిన కెవిపిఎస్ జిల్లా నాయకుడు ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ ఓ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై ఆసపత్రిలో చికిత్స పొందుతున్న టీ.సాయిలు అనే వ్యక్తికి కావాల్సిన రక్తం దానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో ఆపరేషన్ చేయాల్సి ఉండగా అత్య వసరంగ రక్తం కావలసి వచ్చిందని చెప్పారు.బుధవారం రోజు సాయంత్రం 3:35 నిముషాల కు హైదరాబాద్ వెళ్లి రక్త దానం చేయడం జరిగిందని మల్కయ్య వివరించారు. సమాజ సేవలో ఎంతోమందికి అండగా నిలిచి కుల వివక్ష పోరాట సమితిని ముందుకు తీసుకెళుతున్న మాకు కూడ మానవత్వం ఉంటుందని చెప్పారు. ఆపదలో ఉన్న సమయంలో రక్తం కావలసిన వారు అడిగిన వెంబడే తన శక్తి మేరకు ఎనిమిదవ సారి రక్త దానం చేశానని చెప్పారు. అదేవిధంగా యువత ముందుకు వచ్చి ఎంతోమందికి అవసరమైన సమయంలో రక్తం కోసం ఎదురు చూస్తుంటారని వారికి కావలసిన రక్తం దానం చేసి ఆపద్బాంధవులుగా నిలవాలని పిలుపునిచ్చారు.

# మామిడి రైతుల కంట కన్నీరు

**జగిత్యాల మామిడి మార్కెట్లో వ్యాపారుల చెప్పిందే వేదవాక్కు**

**మార్కెటుకు మామిడి కాయలు తెచ్చిన రేటు లేక లబోదిబో అంటున్నా రైతులు**

**సిండికేట్ తో నిండా మునిగిపోతున్న రైతులు వ్యాపారుల సిండికేట్ తో నిండా మునిగిపోతున్న మామిడి రైతులు**

**తెచ్చేముందు ఒక రేటు మామిడికాయ తీసుకోవాల్సిన తర్వాత ఎందుకు పనికి రాకుండా చేస్తున్నావైనా.**

**అమ్మబోతే అడవి కొనబోతే కొరివి దిక్కుతోచని పరిస్థితుల్లో మామిడి రైతన్నలు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.**

జగిత్యాల,మే 14, (ప్రజాజ్యోతి)
యాడాది కష్టపడి మామిడి పంటను పండించి మామిడి రైతులు పంటను మార్కెట్ కు తీసుకువస్తే రైతులను వ్యాపారులు సిండికేట్ తో వ్యాపారులందరూ ఒక్కటై తక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. జగిత్యాల మ్యాంగో అంటే చాలా పేరుగాంచింది. జగిత్యాల మ్యాంగో అంటే ఒక ట్రేడ్ మార్కెట్. ఇంత పెద్ద మార్కెట్ అయినా కానీ రైతులకు మాత్రం జేబు చిల్లు పడేలా ఉంది. దీనిపై మార్కెట్ అధికారులు కార్యదర్శి మార్కెట్ కమిటీ వారు తగు శ్రద్ధ వహించి రైతులకు తగు రేటు ఇప్పించి న్యాయం చేయాలని రైతులు కోరుకుంటున్నారు. సంవత్సరకాలం కాపాడి పండించిన మామిడి పంటను జగిత్యాల మార్కెట్ కు తీసుకు వస్తే వ్యాపారులందరూ ఒక్కటే సిండికేట్ గా అయ్యి రేటు తగ్గించి కొంటున్నారు.ఇలా చేయడం వల్ల రేటు లేక మామిడి రైతులు మామిడి కాయలు వదిలి వెళు_న్న పరిస్థితి జగిత్యాల మామిడి మార్కెట్లో నెలకొంది.గత ఐదు సంవత్సరాల నుండి మామిడి రైతులు నష్టాలలో కొట్టి మిట్టాడుతున్నారు.
రెక్కడితే కానీ డొక్కాడని పరిస్థితి మామిడి రైతులది.మామిడి పంట రేటు లేక నష్టాలు పాలు కాగా ఈ సంవత్సరం మొదటి నుండి మంగు, నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాత చాల తక్కువగా వచ్చింది.
గత రెండు సంవత్సరాలు కఠిన కారణంగా మామిడి పంట రేటు లేక నష్టాలు పాలు కాగా ఈ సంవత్సరం మొదటి నుండి మంగు, నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాత చాల తక్కువగా వచ్చింది. దీంతో మార్కెట్లో వ్యాపారులు సిండికేటు అయి రేటు పెట్టకపోవడంతో రైతులు ఎవరితో చెప్పుకోలేక తీవ్రంగా నష్టపోయి కన్నీరు మున్నీరు అవుతున్నారు. గతంలో జాతీయ మార్కెట్లో జగిత్యాల మామిడి చోటు దక్కింది. కొన్నేళ్లుగా దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలోని వివిధ మార్కెట్లలో జగిత్యాల ప్రాంతానికి చెందిన మామిడి పండ్లకు మంచి గిరాకీ ఉండేది. ఉత్తర ప్రదేశ్, హర్యాన, చండీఘర్, రాజస్తాన్, ఢిల్లీ, ఆగ్రా, బంగ్లాదేశ్, కాశ్మీర్, మధ్యప్రదేశ్లతో పాటు, దక్షిణాదిన ఉన్న కేరళలోను జగిత్యాల మామిడికి మంచి గిరాకి ఉ ఒడడంతో లారీలలో, రైల్లలో రవాణ కాగా సుమారు ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారంతో ఉత్తర తెలంగాణాలోనే అత్యంత కీలకమైన మామిడి మార్కెట్గా జగిత్యాల మార్కెట్ గా మంచి పేరు ఉండేది.ఏటా వందల కోట్ల వ్యాపారం జరిగిన జగిత్యాల మామిడి మార్కెట్ సీజన్లో ఏటా.వందల కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుండేది. ఏప్రిల్ నెల నుండి జూన్ చివరి వారం వరకు కొనసాగే మామిడి సీజన్లో నిత్యం జగిత్యాల మార్కెట్ నుండి పెద్ద సంఖ్యలో మామిడి కొనుగోలు జరుగుతోంది. కొనుగోలు చేసిన



మామిడిని దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు రవాణ చేస్తున్నారు. గతంలో జగిత్యాల మార్కెట్ నుండి వందల కోట్ల రూపాయల వ్యాపారం సాగినట్లు మార్కెట్ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రతి సీజన్లో వందల లారీల మామిడి రవాణ అవుతుండేది.జిల్లా నుండి అదిలాబాద్, చెన్నూర్, నిర్మల్, మంచిర్యాల, హుస్నాబాద్, పెద్దపల్లి తదితర ప్రాంతల నుండి రైతులు జగిత్యాల మామిడి మార్కెట్లో మామిడికాయల విక్రయాలు జరుపు తుండేవారు. జిల్లాలో అరవై వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగులో ఉండగా, జగిత్యాల డివిజన్లోనే 70శాతం మామిడి తోటలు ఉండటం గమనార్హం దీంతో జగిత్యాల ప్రాంతం మామిడి పంటకు జిల్లాలోనే తెలంగాణలోనే పేరుగాంచింది. వ్యాపారుల సిండి కేట్ తొ రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది.జగిత్యాల మార్కెట్లో సీజన్ ప్రారంభం అయిన నాటి నుండి మామిడి కాయలు చిన్నగా మచ్చలు ఉండడంతో కాయకు రేటు పెట్టడం లేదు.అంతే కాకుండా వ్యాపారులు సిండికేట్ కావడం రైతులు తెచ్చిన మామిడి కాయలకు రేటు పెట్టక పోవడం జరుగుతుంది, మొదట రైతు మార్కెట్కు వచ్చి కొన్ని కాయలు వ్యాపారులకు చూపెట్టి విటికి ఎంత రేటు పెడుతవు అని అడిగి రేటు మాట్లాడుకోని పోయి మామిడి కాయలు తెచ్చినంక మొదట అనుకున్న రేటు వ్యాపారి పెట్టడం లేదు, దీంతో ఆ రైతు మామిడి కాయలను ఎమి చేయాలో తెలియక తక్కువ రేటుకు వ్యాపారులకు ఇచ్చిపోతున్నారు. వేరే వ్యాపారికి విక్రయిందామంటే అందరు సిండి కేట్ కావడంతో వేరే వ్యాపారి కొనే పరిస్థితి లేదు. దీంతో మామిడి రైతులు చేసేది లేక తక్కువ రేటుకు అమ్ముతున్నారు. కొందరు రైతులు మామిడి కాయలు రేటు లేక మార్కెట్ లో నే వదిలి వెల్లుతున్నారు. జగిత్యాల మార్కెట్ లో వందల కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్న జగిత్యాల మామిడి మార్కెట్లో సమస్యలు తిష్టవేశాయని చెప్పక తప్పదు. దేశంలోని వివిధ ప్రాంతాలకు సరుకు వెలుతున్నా ఇక్కడ మాత్రం రైతులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ధర నిర్ణయంలో వ్యాపారులదే హావా మామిడి కాయ ధర నిర్ణయంలో వ్యాపారులే కీలక పాత్ర పోషిస్తున్నారు. రైతులు, తోటల గుత్తదారులు కొన్ని కాయలను తీసుకొని మార్కెట్లోని వ్యాపారులను సంప్రదిస్తున్నారు. కాయలను పరిశీలించిన తదుపరి వ్యాపారులు ధర నిర్ణయం చేస్తున్నారు. ధర నిర్ణయం తదుపరి రైతులు, గుత్తదారులు కాయను తెంపుకొని వ్యాపారుల వద్దకు తీసుకొని వస్తుండగా, కాయ చిన్నగా ఉ ందని, తేమ ఉందని చెబుతూ నాలుగు నుండి ఐదుశాతం కోతను విధిస్తున్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. బెంగన్ పల్లి కిలోకు 5 నుండి 15 ను చివరకు 20 రూపాయల వరకు ధర పలికింది. ఈ రెండు రోజుల నుండి బెంగన్పల్లి మామిడి కాయలకు 28 నుడి 30 రూపాయలు రేటు పెడుతున్నారు. క్వింటాళ్లు కొనుగోలు చేసి 90 కిలోల కొనుగోలు చేసినట్లుగా చెబుతున్నారు.అలాగే 4శాతం క్యాష్ కటింగ్ చేయడంతో రైతులు తీవ్రంగ నష్ట పోతున్నారు. ఓపెన్ మార్కెట్ చేస్తే రైతులకు లాభం కావాల్సిందే మార్కెట్ అర్థిదారులు మార్కెట్లోగా ఓపెన్ మార్కెట్ చేస్తే రైతులు లాభపడే అవకాశాలున్నాయి. రైతులు, గుత్తదారులు తమ కాయను మార్కెట్కు తరలించి, బహిరంగ వేలం నిర్వహిస్తే రైతులకు అధిక ప్రయోజనం చేకూరే పరిస్థితులున్నాయి. కాయను బట్టి ఇష్టపడే వ్యాపారులు వేలంలో పాల్గొనే అవకాశం తద్వార గిట్టుబాటు ధర లభించే అవకాశాలుంటాయి.అయితే ప్రస్తుతం మార్కెట్లో అందుకు విరుద్ధం పరిస్థితులున్నాయి. రైతులు వ్యాపారుల చుట్టు తిరిగి పంటను విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెటింగ్ శాఖాధికారులు ఓపెన్ మార్కెట్



ఏర్పాటుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉ ంది.

**తత్పత్తి ఇవ్వకుండా తెల్ల కాగితంపై ఇస్తూ మార్కెట్ ఫీజ్ హుష్ కాక్?**

జగిత్యాల మార్కెట్ లో కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్నా మార్కెట్ కు మాత్రం అనుకున్న స్థాయిలో రుసుము రావడం లేదు వంద కోట్ల మామిడి కాయలను వ్యాపారులు కొనుగోలు చేశారు. కాగా మార్కెటింగ్ శాఖ నిబంధనల ప్రకారం సరుకు కొనుగోలు విక్రయంపై సుంకం మార్కెట్కు వెల్లించాల్సి ఉ ంటుంది. అయితే వ్యాపారుల నుండి సుంకం వసూలు సరిగా అవుతున్న దాఖలాలు లేవు. గతం లో కూడ దాదాపు కోట్ల రూపాయల వ్యాపారం సాగిన మార్కెట్కు వచ్చిన ఆదాయం అతితక్కువగా ఉండటం గమనార్హం. ఈ లెక్కల ప్రకారం గమనిస్తే మార్కెట్ ఫీజు వ్యాపారుల జేబులోకి వెళ్తున్నది విషయం స్పష్టమవుతోంది. మార్కెట్లో అసౌకర్యాలు,అతి పెద్ద మామిడి మార్కెట్ గుర్తింపు పొందుతున్నా మార్కెట్లో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. పక్కా పెద్ద నిర్మాణం జరిగినప్పటికి అషెడ్లలో వ్యాపారులు వ్యాపారం చేయడం లేదు. మార్కెట్ కు వచ్చిన రైతులకు మౌళిక వసతులు లేవు, అలాగే దూర ప్రదేశాల నుండి మామిడికాయలను తెంపడానికి వచ్చిన కూలీలకు ఎలాంటి వసతులేవు మంచి నీరు కూడ లేక పోవడం తో రైతులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మామిడి మార్కెట్ లో సౌకర్యాలు నెలకొల్పి, బహిరంగ మార్కెట్ విధానాన్ని ప్రవేశపెట్టి, మార్కెట్ ఫీజును పక్కాగా వసూలు చేస్తే రైతులు, వ్యాపారులు, ప్రభుత్వ శాఖల కు లాభాలు రావడంతో పాటు మామిడి మార్కెట్ అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఎంతగానో ఉంది. దీనిపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి రైతులను రైతులను ఆదుకోవాల్సింది ఆదుకోవాల్సిందిగా రైతులు వేడుకుంటున్నారు.

## రోడ్డును తవ్వారు గుంతలు పూడ్చడం మరిచారు

**గుంతలతో బురదమయంగా రోడ్డు**

**చిన్న పార్టీ వర్షానికె చిత్తడైనా పార్క్ లైన్ రోడ్డు**

జగిత్యాల టౌన్,మే 14, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని స్థానిక 38వ వార్డు లో పార్క్ లైన్ యావ రోడ్డుకు వెళ్లే దారిలో మొదలే ఇరుకుగా ఉండే దారి. దీనికి తోడు రోడ్డును అస్తవ్యస్తంగా వదిలిపెట్టి నెలలు గడుస్తున్నా నిర్లక్ష్యంగా వదిలేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



అసలే రోడ్డు మంచిగా ఉన్నప్పుడు ఆ దారిలో ఎదురెదురుగా వాహనాలు వస్తే ట్రాఫిక్ జామ్ అవుతుంది దానికి తోడు రోడ్డు తవ్వారు గుంతలు పూరించడం మరిచారు.గుంతలమయమై ప్రమాదకరంగా మారిన రోడ్డు.రహదారి పై రాత్రి, పగలు లేకుండా నిత్యం వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. దీనికి తోడు ఈ రోడ్డు పై అంబులెన్స్ వాహనాలు కూడా ప్రయాణిస్తూ ఉంటాయి దానికి తోడు రోడ్డుపై అస్తవ్యస్తంగా షాప్స్ ముందు ద్విచక్ర వాహనాలను నిలుపుతూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారు.రోడ్డు పై కంకర అధికంగా తేలి ఉండడం ద్వారా ప్రయాణికులకు తప్పని తిప్పలుగ మారింది.సముచితంగా ఉన్న రోడ్లను తవ్వి వాహనదారులకు ఇరుకుటంలో నెట్టిన అధికారుల పై వాహనదారులు మండిపడుతున్నారు. ఆసుపత్రికి వెళ్లే గర్భిణీ స్త్రీలు ఆ రహదారిపై వెళ్ళాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్ళాల్సి వస్తుందంటూ స్థానిక ప్రజలు అధికారుల పై మండిపడుతున్నారు.ఒక చిన్న పాటి వర్షానికె చిత్తడిగా మారిన ఈ రోడ్డు, అదే పెద్ద వర్షం పడితే చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పెద్ద వర్షం పడినప్పుడు రోడ్డుపై నీరు అలాగే నిలిచి నడిచిపోయే పాదాచారులకు కష్టంగా ఉంటుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలు పూడ్చి బాగు చేసి తీర్చా.

## వ్యాపారులు అధికారులు ప్రజా ప్రతినిధులు కుమ్మక్కు మామిడి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

బొజ్జ లక్ష్మీనరసయ్య, మామిడి రైతు నాచుపెల్లి,జగిత్యాల.
జగిత్యాల మామిడి మార్కెట్లో వ్యాపారులు ప్రజాప్రతినిధులు



అధికారులు కావడంతో మామిడి రైతులు అన్ని విధాలుగా మోసపోతున్నారు ఈ సంవత్సరం పరిస్థితుల్లో మామిడి పూత రాలిపోవడం వచ్చిన పూత ఆగి పాత దిగుబడి తక్కువగా వచ్చింది. మామిడి వ్యాపారులు వద్దకు వచ్చి ఎక్కువగా పెడతాం అని మాకు చెప్తే. మామిడికాయలు తెంపుకొని మార్కెట్ కు తీసుకువెళ్తే పోయిన తర్వాత కిలోకు 20 రూపాయల లోపు రేటు పెడుతున్నారు. చేసేది ఏమీ లేక ఎంతకొ కొంతకు అమ్ముకొని కన్నీటితో ఇంటికి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్కెట్లో వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చిన రేటు పెడుతూ. వ్యాపారులు సిండికేట్ గా ఉండి వేరే దగ్గరికి వెళితే కొనకుండా మామిడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారు చెప్పిన రేటుకే ఇచ్చిన తర్వాత మార్కెట్ తత్పటి ఇవ్వకుండా ఒక తెల్ల కాగితంపై రాసి ఇస్తూ దానిలో రాటం చాటాన్ క్యాష్ కటింగ్ అని రాసి ఇస్తూ దుకాణం పేరు లేకుండా తెల్ల కాగితం పై రాసి ఇస్తూ ప్రభుత్వానికి తక్కువ తత్పటి ఆదాయాన్ని కూడా వారి జేబుల్లోకి నెట్టుకొని మామిడి రైతులను నిండా ముంచేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇలా చేయడం మూలంగా అలా నష్టపోతున్నామని మామిడి తోట దున్నిన కూలీలు ఎరువులు మందుల డబ్బులు ఈ సంవత్సరము తోటకు రాలేదని, చిన్న కొద్దిపాటి దిగుబడితో వ్యాపారుల కుమ్మక్కుతో రేటు తక్కువకు తీసుకున్నారు. ఇలా జరిగితే మామిడి చెట్లను తీసేసే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మల్లారెడ్డి రైతు జగిత్యాల**



గత కొన్ని సంవత్సరాలుగా మామిడి తోటల్లో తీవ్రంగా నష్టపోతున్నాం, మామిడి తోట దున్నిన రూపాయలు,ఎరువులు, మందులకు పెట్టిన డబ్బులు వచ్చే పరిస్థితులు లేవు. ఈ సంవత్సరం తోటలకు అనుకున్న స్థాయిలో మామిడి రాలేదని వచ్చిన కొద్దిపాటి దిగుబడి వ్యాపారుల కుమ్ముక్కుతో రేటు లేక తక్కువ రేటుకు అమ్మడం జరిగింది, రేటు గిట్టుబాటు కార కాయలు పడేసి రావడం జరిగిందన్నారు. కాగా మామిడి రైతులను ఆదుకోవాలని లేనిచో మామిడి రైతులు నష్టాలు భరించలేకపోతున్నారని మామిడి తోటలోని చెట్లను తొలగించే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు.

## ఖనిలో ఒకే దేశం ఒకే ఎన్నిక పై అవగాహన సదస్సు

గోదావరిఖని , మే 14 (ప్రజా జ్యోతి)
గోదావరిఖనిలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం స్థానిక ప్రశాంత్ నగర్ లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన సదస్సుకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ సోమరపు లావణ్య హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంతో సమయంతో పాటు తక్కువ ఖర్చుతో ఎన్నికల నిర్వహించవచ్చునని తెలిపారు.స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు దోహదపడుతుందని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సఖ్యత పెరిగి అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కవాటి రాజగోపాల్,సుల్వ లక్ష్మీనారాయణ,కాసిపేట శివజి,పెద్దపల్లి రవీందర్,మహవది రామన్న,అడ్వకేట్ సీతకారి చంద్రశేఖర్,గోపగోని నవీన్,సాగి కిషన్ రావు,కిరణ్ పాల్గొన్నారు.



## సీఎం, డిప్యూటీ సీఎం ప్రకటన పట్ల హర్షం


చొప్పదండి, మే 14(ప్రజా జ్యోతి):
రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించడం పట్ల ఎంఆర్పిఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం యువతీ యువకులను స్వయం ఉపాధిలో ముందుకు పోవడా నికి ఉ



పకరిస్తుందని అన్నారు. దృఢ సంకల్పంతో పథకాన్ని అమలు చేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకొని త్వరగా ఇంటర్వ్యూలు పూర్తయ్యేటట్లు చూడాలని కోరారు. అందరికంటే ముందు చొప్పదండి మండలంలో ఎక్కువ యూనిట్లు తెచ్చి దళిత బిడ్డల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## చొప్పదండిలో ఇంటర్వ్యూలు నిర్వహించడం గర్వకారణం

చొప్పదండి, మే 14(ప్రజా జ్యోతి):
హైదరాబాదులో నిర్వహించే క్యాంపస్ ఇంటర్వ్యూలు చొప్పదండి లో నిర్వహించడం గర్వకారణమని స్పేస్ కంప్యూటర్ మేనేజింగ్ డైరెక్టర్ బందారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇంటర్మీడియట్ లో 750 పైన వచ్చిన ఎంపీసీ, బైపీసీ ,సీఈసీ విద్యార్థులు బుధవారం హెచ్ సి ఎల్ ఆన్లైన్ పరీక్షలు రాశారు. మండల కేంద్రంలోని స్పేస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ లో హెచ్ సి ఎల్, శ్రీ చైతన్య విద్యాసంస్థ నిర్వహించిన పరీక్షలో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రౌండ్లో 15 మంది



విద్యార్థులు ఎంపికయ్యారు.వీరికి రెండవ రౌండ్ ఉంటుందని హెచ్ సి ఎల్ జిల్లా కోఆర్డినేటర్ క్రాంతి కుమార్ తెలిపారు. ఇందులో సెలెక్ట్ అయిన వారికి ఉచితంగా బీటెక్, జాబ్ హెచ్ ఎల్ కంపెనీ వారే కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పేస్ కంప్యూటర్ డైరెక్టర్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ ,శ్రీ చైతన్య కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటరమణ, హెచ్ సి ఎల్ టెక్ జిల్లా కోఆర్డినేటర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, మే 14, (ప్రజాజ్యోతి)
ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(ఎఫ్ఏసి)గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వి.గంగాధర్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో విశిష్ట అనుభవం కలిగిన విద్యావేత్త,విద్యా రంగానికి ప్రశంసనీయమైన సేవలను అందించిన వారు ఇంటర్మీడియట్ విద్యా చరిత్రలో ఎన్నో చారిత్రాత్మక విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. బోర్డ్ వారి



ఆధ్వర్యంలో నిర్వహింపబడే పలు కార్యక్రమాలకు చేయూతనిస్తామని, బోర్డు వారి నియమ నిబంధనలను చక్కగా అమలుపరచి కరీంనగర్ జిల్లా ఖ్యాతిని రెట్టింపు చేస్తామని తెలిపారు హామీ ఇచ్చారు.వారి వెంట పలు శాఖల ప్రిన్సిపాల్స్, సిబ్బంది ఉన్నారు

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**సిఐటియు మండల కార్యదర్శి గంగిపెల్లి కుమార్**

చొప్పదండి, మే 14(ప్రజా జ్యోతి): ఈ నెల 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని మండల సిఐటియు కార్యదర్శి గంగిపల్లి కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం సమ్మె పోస్టర్ను హమాలీ లతో కలిసి ఆవిష్కరించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మికులకు పొట్ట కొట్టే చట్టాలను తీసుకువచ్చిందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, 4 లేబర్ కోడ్ లు తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందనీ ఆరోపించారు.దిన్ని నిరశిస్తూ మే




20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కేంద్ర, రాష్ట్ర సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందనీ,కార్మికుల సమష్టి శక్తి నిర్వీర్యం చేయబడుతుందనీ చెప్పారు.ఉద్యోగ భద్రత,ఉపాధి భద్రత కోల్పోతారనీ,కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందనీ వివరించారు. 4 లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలనీ,కనీస వేతనం రూ 26000 రూపాయలు ఇవ్వాలని,సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. బోనస్,ప్రావిడెంట్ ఫండ్ ఇవ్వాలనీ,హమాలీలకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు . పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలనీ, ఉచిత విద్య ,వైద్యం , అందరికీ గృహ నిర్మాణ వసతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శేఖర్, పెద్ది రవి, కనకరాజు, భూమయ్య ,అంజయ్య, రమేష్ ,అశోక్ ,కనుకయ్య తిరుపతి పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పట్నాలకు హాజరైన ఎమ్మెల్యే

చొప్పదండి, మే 14(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలంలోని భూపాలపట్నం గ్రామంలో జరిగిన ఎల్లమ్మ పట్నాలకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బుధవారం హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కిడ్డీ మనీతో దాహార్తి తీరుస్తున్న చిన్నారులు

**సత్తుపల్లి, మే14(ప్రజా జ్యోతి):**
స్వార్థంతో కూడుకున్న రోజులలో సేవ కార్యక్రమాలు చేయాలని తపన,ఆలోచన చిన్నారులకు తట్టడం అదే పనిలో ఏడుగురు చిన్నారులు మూడవ తరగతి నుంచి ఏడవ



తరగతి చదువుతున్న చిన్నారులు తాము దాచుకున్న కిడ్డి మనీ నుండి పాదాచారులకు దాహార్తి తీర్చుదామని చిన్న చిన్న కర్రలతో చోటా షెడ్డు వేసి, దానికి చల్లగా ఉండేందుకు ఇంట్లో వాడుకునే దుప్పట్లను చుట్టూ కప్పి రూమ్ లాగా తయారు చేసుకున్నారు. ఈ సంఘటన పట్టణంలోని గాంధీ నగర్ 8వ వీధిలో చోటు చేసుకుంది. మౌలిక్, ఇడుపులపాటి క్రితిక్ ,కొమ్ముగిరి వర్షిని, హర్షిని, నంది కోల సంజయ్, సారిక,జస్వంత్ అనువారు తమ దాచుకున్న డబ్బులు తోటి పెరుగు కొనుగోలు చేసి, దానిని మజ్జిగ తయారుచేసి పాదాచార్లకు, ద్విచక్ర వాహనదారులకు మజ్జిగను పంపిణీ చేస్తూ మానవత్వం చాటుకున్నారు. ఇలా మంచి కార్యక్రమం చేయడం పట్ల పలువురు చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలిసి తెలియని వయసులో ఇలాంటి సేవా గుణం అలవర్చుకోవడం మంచిదని అభినందిస్తున్నారు.

## ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులపై సమీక్ష

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ పరిపాలన వ్యవస్థ పౌర అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో, నగరంలోని





వివిధ వార్డుల్లో నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ పనులను అధికారులు తో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. పరిశీలనలో భాగంగా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు. అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభమవుతున్న దృష్ట్యా పనులను వేగవంతం చేయాలని సూచించారు.నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, నాణ్యమైన నిర్మాణ ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో నీటి నిల్వ, కాలువలలో జమయ్యే చెత్త వంటి సమస్యల నివారణకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కీలకమైందని పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగం, నాణ్యత పరిరక్షణే లక్ష్యంగా ఉండాలని అధికారులకు తెలియజేశారు. అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు

### అర్హులైన పేద వారికి ఇల్లు మంజూరు చేయాలి

### బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్

**కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 14, ప్రజాజ్యోతి :**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలకు సంబంధం లేకుండా,



మాజీ కౌన్సిలర్లు, అధికార పార్టీ నాయకులకు సంబంధించిన వారు అర్హులు కాని వారికి ఇళ్లు మంజూరు చేశారని, ఎంపిక విషయాలలో భారీగా అవకతవకలు జరిగాయని భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం మున్సిపాలిటీ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయాలలో ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకొకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్ యాదవ్, గూడ విజయ, గుంపుల మహేష్, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం, మే 14 ,ప్రజాజ్యోతి :**
కొత్తగూడెం పట్టణ పరిధిలోని విజయ విఘ్నేశ్వర దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఆలయంలో అన్నదానం నిర్వహించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిర్విరామంగా కొనసాగిస్తున్న సభ్యులు సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు



శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం కొదుమూరి. శ్రీనివాసరావు, అయిత.ప్రకాశ్, శ్రీను, అనూప్ ఖండేల్ వాల్, నుకల ప్రవీణ్, ఉజయప్రకాష్, బొబ్బాల. వెంకట్ యాదవ్, బొల్లం.ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారం రైతులతో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతం

**సత్తుపల్లి మే14(ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల రైతువేదికలో రైతులతో కలిసి స్థానిక వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట వారి ఆధ్వర్యంలో గంగారం



రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీ ఎం వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను రైతుకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అని ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టటం అభినందనీయం, ఈ కార్యక్రమం రైతులకు మరియు తెలంగాణ వ్యవసాయ రంగానికి శుభ పరిణామం అన్నారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలి అన్నారు. యూరియాను మరియు ఇతర ఎరువులను తగిన మోతాదులో వాడటం వలన సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర లాభాలు పొందవచ్చు అన్నారు. రైతులు పంట మార్పిడి చేయటం మరియు పంట అవశేషాలను భూమిలో కలియదండటం వలన భూసారం పెరుగుతుంది అన్నారు. రైతులు పంటల సాగులో పాటించవలసిన శాస్త్రీయ మెలకువలు గురించి వివరించారు.అనంతరంమండల వ్యవసాయ అధికారి వై .శ్రీనివాసరావు మాట్లాడుతూ విత్తనాలు మరియు రసాయనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదులను భద్రపరచుకొని, ఏదైనా సమస్యలు వచ్చినట్టయితే వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే రైతులు నష్టపోకుండా ఉంటారు అని తెలియపరిచారు. సాగునీరు వినియోగంలో పాటించాల్సి నటువంటి శాస్త్రీయ మెలకువలను రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాంప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్షలకు మట్టి నమూనాను ఏ విధంగా సేకరించాలి, ఏ పోషకాలను పంటలకు ఏం మోతాదులో ఏ విధంగా వాడాలి అని తెలిపారు .పర్యావరణ పరిరక్షణకు చెట్ల పెంపకం యొక్క ఆవశ్యకతను రైతు లకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ రమేష్ మాట్లాడుతూ పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం ఉద్యాన అధికారి శ్రావణి మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగులో పాటించాల్సినటువంటి మెలకువలు, పంట అవశేషాలను భూమిలో కలియ పెట్టుకోవడం వల్ల కలిగేటువంటి ప్రయోజనా లను గురించి వివరించారు. పశు వైద్యులు శశిదీప్ మాట్లాడుతూ వ్యవసాయా నికి,పాడి పరిశ్రమకు విడదీయరాని అనుబంధం ఉంది కాబట్టి రైతాంగం వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలను కూడా చేపట్టినట్లయితే అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. వేసవికాలంలో పశు పోషన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వాసంతి, ఆయిల్ ఫామ్ ఎఫ్ పి ఓ ప్రతినిధులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు తో పాటు గంగారం రైతులు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక సమాజంలో ఆడపిలలు ప్రతి రంగంలో రాణించి ఉత్తమ ప్రతిభతో మొదటి స్థానాల్లో ముందు ఉంటున్నారని, అడపిల్లలున్న ఇల్లు సంతోషాల హరివిల్లుగా నిలుస్తుందని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని



తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మాహౌఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం గ్రామంలో కోటేశ్వరి కుటుంబ సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు కలిసి రంగుల ముగ్గులతో వాకిలిని, మామిడి తోరణాలతో ఇంటిని ఆందంగా అలంకరించి కలెక్టర్ కు ప్రత్యేక ఆహ్వానంగా ఘనంగా స్వాగతించారు. గూడూరు కోటేశ్వరి- లక్ష్మినారాయణ రెడ్డి దంపతులకు 16 ఏప్రిల్, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, తాతయ్య, అమ్మమ్మ, తాతయ్య లను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్, పాపకు నూతన దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని, పూలతో ముస్తాబుచేసిన ఊయలలో పాపను ఉంచి, ఊయలను ఊపుతూ చిన్నిపాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. ప్రపంచానికి ఆడపిల్లల అవసరం ఏలాంటిదో వివరించారు.
మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు అమలు చేసే విధానంకు గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.ఆశా కార్యకర్తలు అందరూ కలిసి ఆడబిడ్డ సంరక్షణ అవగాహన కల్పించే విధముగా పాట రూపంలో పాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి అమ్మాయిల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, కుటుంబం భరోసా ఉండాలని తెలిపారు.
ఆడపిల్లలు ప్రతి రంగంలో రాణించి మొదటి మూడు స్థానాల్లో వారే ముందు ఉంటున్నారని, మహిళలు అంతరిక్షానికి వెళ్లి వస్తున్న తరుణంలో తల్లిదండ్రులు తమ ఇంట్లో జన్మించిన ఆడపిల్లలకు అండగా ఉండి ఎదగనిచ్చి, మంచిగా చదివించి ఉన్నత స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఆడపిల్లలు ఉన్న ఇల్లు ఆనందాలతో నిండి ఉంటుందని, మగ పిల్లల కంటే ఎక్కువగా ప్రేమ, ఆప్యాయతతో ఉంటారని, వారిని ఎదగనిచ్చి, సమాజంలో ఒక స్థాయిలో ఉండేందుకు అండగా నిలవాలని అన్నారు.అమ్మాయిలకు మంచి జీవితం అందించేందుకు ఆడబిడ్డలను గొప్పగా ఎదగనివ్వాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి



నుండే ప్రారంభించాలని, అమ్మాయి పుడితే ఇంటికి దేవత వచ్చిందని భావించాలనికలెక్టర్ సూచించారు.
ఖమ్మం జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆర్యోగ శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రండి చేరండి ..! ఉచితం.. ఉచితం.. ఉచితం

### అడ్మిషన్లు, నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు

### అడ్మిషన్ల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముమ్మర ప్రచారం

**కొత్తగూడెం, మే 14, ప్రజాజ్యోతి :**
విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటను వేసేందుకు ప్రభుత్వపరంగా ఎన్నో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ



అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యాబోధనను అందిస్తూ ప్రతి విద్యార్థి ప్రగతికి బాటలు వేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కే వై కే ఆర్ వై అండ్ బి ఎన్ గౌడ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు. ప్రతి గడపగడపకు తిరుగుతూ పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు ఇంటర్మీడియట్లో వారి ప్రగతిని పెంపొందించుకునేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఖరీదైన కార్పొరేట్ కళాశాలలో భరించరాని ఫీజులు తమ కళాశాలలో ఉండబోవని, అంతేకాకుండా అడ్మిషన్లు ఉచితంగానే అందిస్తామని, నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేస్తామని, తరగతులు వారిగా విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని వారి వారి భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ప్రభుత్వపరంగా మంజూరు అవుతున్న ఉపకార వేతనాలు విద్యార్థులు నేరుగా పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనరల్ కోర్సులతోపాటు వృత్తివిద్య కోర్సులకు ప్రాధాన్యత కల్పించబడుతుందని అన్నారు. అపారమైన అనుభవం గల అధ్యాపకులచే విద్యాబోధన జరుగుతుందని ఈ సదావకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలు వద్దు ప్రభుత్వ కళాశాలలు ముద్దు అనే నినాదాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, డి.నరసింహారావు, కె. శ్రీనివాస్, హసీనా, మేరీ, ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నియోజకవర్గాన్ని ఎస్సీ నియోజక వర్గం గా మార్చాలి

**భద్రాచలం టౌన్, మే 14, ప్రజాజ్యోతి :**
భద్రాచలం నియోజక వర్గాన్ని ఎస్సీ నియోజక వర్గంగా మార్చాలని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ డిమాండ్ చేశారు. బుధవారం మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడి సుమారు 10 సంవత్సరాలు కావస్తుందని, జిల్లాలో ఒక్క ఎస్సీ నియోజక వర్గం కూడా లేదని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజక వర్గాలు ఉన్నాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి, మధిర



నియోజకవర్గాలు ఎస్సీ నియోకవర్గంగా ఉన్నాయని, దానిని ఆధారంగా చేసుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్సీలు అధికంగా ఉన్న భద్రాచలం నియోజకవర్గాన్ని కూడా ఎస్సీ నియోజకవర్గంగా గుర్తించి ఎస్సీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ ల అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం నియోజకవర్గంలోని ఎస్సీలకు న్యాయం చేసే విధంగా భద్రాచలాన్ని ఎస్సి నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలని అల్లాడి పౌల్ రాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో దేగల శివ, వంశీ, నానిబాబు, శాంతయ్య, ఏసు, సామ్యేలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 14, ప్రజా జ్యోతి :**
సేకరణలో ఎవరైనా వారి విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ హెచ్చరించారు. చంద్రుగొండ , పాల్వంచ మండలాల్లో ధాన్యం సేకరణలో వచ్చిన ఫిర్యాదులపై బుధవారం విచారణ జరిపి పాల్వంచ మండలం సోమల గూడెం , చంద్రుగొండ మండలం తుంగారం పి ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలను సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కూడా చర్యలు చేపడతామన్నారు.



## విద్యార్థుల నమోదు పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 14, ప్రజా జ్యోతి :**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన విద్యను అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి





అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృక్షంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష , గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధా ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు చేయాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, మౌలిక వసతులలో ఏ విధమైన అంతరాలు ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కి తెలియజేస్తే సాధ్యమైనంత వరకు ఏర్పాటు చేయటానికి తప్పనిసరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు ఎవరూ ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయులు సర్వశక్తివంతులని కావున వారంతా ప్రభుత్వ విద్య పరిరక్షణకు తప్పనిసరిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ,%శ్రీ%. నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆహ్వానం

**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ మే 14 ( ప్రజా జ్యోతి)**

ఆషాడమాస బోనాలకు హాజరు కావాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను దేవాదాయ శాఖ అధికారులు ఆహ్వానించారు. ఈ



మేరకు బుధవారం సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయ ఈవో గుత్తా మనోహర్ రెడ్డి, ఆలయ పండితులు కలిసి ఆహ్వానం అందజేశారు. జూన్ 29 న అమ్మవారి ఘటాల ఊరేగింపు, జులై 13 లష్కర్ బోనాలు, 14 రంగం (భవిష్యవాణి) నిర్వహించడం జరుగుతుందని ఈవో మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 20 మే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికుల పని బంద్ సిఐటియు

**కుత్బుల్లాపూర్ మే 14(ప్రజా జ్యోతి)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయం వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 20 మే 2025 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సమావేశం నిర్వహించి, వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఏం చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీ తీవ్రతరం చేసే దానికి ఉపయోగపడే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను హక్కులను యధాతధంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ ప్రకారం రోజుకి 178 రూపాయలు నెలకు 4576 రూపాయలు వేతనం నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెబుతున్నప్పటికీ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు. 8 గంటల పని దినాన్ని నీరుగార్చి 12 గంటలు పని విధానాన్ని అమలు చేయాలని మరియు శాశ్వత ఉద్యోగాల స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం తీసుకొచ్చి ఎలాంటి నోటీసు లేకుండా కార్మికుల యొక్క ఉద్యోగాలను తొలగించుకునే వె సులుబాటును యాజమాన్యాలకు కల్పించడం పచ్చి దుర్మార్గమన్నారు. ఈ




విధంగాచేస్తే కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితం కాకుండా, బానిసలుగా మార్చి కార్మికుల పోరాటాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సంవత్సరాలు తరబడి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల పర్మినెంట్, పనికి భద్రత, కనీస వేతనాలు అమలవుతాయని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న కార్మికుల ఆశలకు మోడీ ప్రభుత్వం శాశ్వతంగా సమాధి కడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించటానికి, కార్మిక వర్గంపై పాలకవర్గాలు చేస్తున్న దాడిని ఎదుర్కోవటానికి మే 20 నాడు జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలనికోరారు. మున్సిపల్ కార్మికులకు ఆదివారాలు పండుగలు సందర్భంగా అందరికి వర్తించేలా సెలవులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ , ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ శ్రీను వెంకట్ కే లక్ష్మి రత్నం పెంటమ్మా, రేణుక యాదమ్మ సువర్ణ భాగ్యలక్ష్మి, మౌనిక దుర్గయ్య యాదయ్య వెంకటి మరియు తదితర కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

## అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

**నందిగామ, మే 14(ప్రజాజ్యోతి):**

అత్యంత పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామనిషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం ఎంపీడీఓ సమావేశ మందిరంలో బుధవారం ఫరూఖ్ నగర్ మండలం వివిధ గ్రామాలకు చెందిన షాద్ నగర్ మున్సిపాలిటీ చెందిన 190 మంది లబ్ది దారులకు 1 కోటి 90 లక్షల 22వేల 40 రూపాయల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్ని నిధులైన ప్రభుత్వం ఖర్చు చేయడానికి వెనుకాడ బోదని అన్నారు. ఉచిత కరెంటు ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు సిలిండర్ సన్న బియ్యం పంపిణీ తదితర మహత్తర కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిధులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని వివాహ ఖర్చులు కలిసి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫరూఖ్ నగర్ తహశీల్దార్ పార్థ సారది, డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ సింగ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, నేతలు అగ్గనూర్ బస్వ%శ%, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, బాలరాజు గౌడ్, శ్రీనివాస్, కొప్పునూరి ప్రవీణ్, రాజు, శ్రీశైలం, సుదర్శన్, అశోక్, సురేష్ గౌడ్, దిలీప్, గంగమోని సత్తయ్య, యాదయ్య,లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 50 వసంతల అరుణోదయ స్ఫూర్తి సభ విజయవంతం

**సబికుల్ని ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.. అరుణోదయ 50 వసంతాల ఆడియో సిడి ఆవిష్కరణ.**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుండి విచ్చేసిన ఉద్యమకారులు.**

**కుత్బుల్లాపూర్ మే 14(ప్రజా జ్యోతి)**

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏసీఎఫ్)1974 మే,12 న ఏర్పడి నేటికీ 50 వసంతాలు పరిపూర్తి చేసుకున్న సందర్భంగా 2025 మే, 12 న




సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన స్ఫూర్తి సభ విజయవంతమైంది. ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన సాహిత్య వేత్త,పరిశోధకుడు అరుణోదయ మిత్రుడైన కామ్రేడ్: (ముత్యం స్మారక హాల్, ఎస్వీకే) లో జరిగిన సభకు ముందు సుందరయ్య పార్క్ నుండి వి స్ టి హాల్ వరకు వందలాది మందితో కళా ప్రదర్శన సాగింది. అరుణోదయ జెండాలు ధరించిన కళాకారులు ఎర్ర చీరలతో, దోతులుకట్టి, గొంగళ్లను భుజాన వేసుకొని చేతిలో జెండాలు పట్టుకొని, నృత్యాలు చేస్తూ, సాంప్రదాయ కళాకారులు వెంటరాగా అత్యంత ఉత్సాహంగా సాగింది.అనంతరం ఖమ్మం జిల్లాకు చెందిన అరుణోదయ సీనియర్ కళాకారుడు, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్: రాములు అరుణోదయ జెండాను ఎగరవేశాడు. అమరుల స్తూపం చుట్టూ బారులు తీరిన కళాకారులు ఎర్రజెండాకు, అమరవీరులకు లాల్ సలాములు చెబుతూ విప్లవ గీతాలు ఆలపించారు. తమ్మారెడ్డి భరద్వాజ, దివి కుమార్, ఏకే ప్రభాకర్, ఎనిశెట్టి శంకర్, కొల్లాపురం విమల, భుజంగరావు, ప్రొఫెసర్ లక్ష్మి, అంబిక,అనిత,మల్సూర్,రాకేష్, జీవన్ కుమార్,కట్టా భగవంత రెడ్డి, విరసం వరలక్ష్మి, పవన్, సంతోష్, దప్పు భాస్కర్ లు తదితరులు వేదికపై నుండి సభకు అభివాదం చేశారు.అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఎ సి ఫ్) రెండు తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు: కామ్రేడ్ విమలక్క సభకు సభాధ్యక్షురాలుగా వవహరించడం జరిగింది.అరుణోదయ,పి డి స్ యూ, పి ఓ డబ్ల్యు మూడు విప్లవ ప్రజాసంఘాలకు 50 ఏళ్లు నిండిన సందర్భంగా అరుణోదయ ఆడియో, వీడియో పాటను రూపొందించగా కామ్రేడ్ అంబిక పాటను ఆవిష్కరించడం జరిగింది.అరుణోదయకు 50 ఏళ్లు నిండిన సందర్భంగా సావనీర్ పుస్తకాన్ని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ముద్రించగా అట్టి పుస్తకాన్ని ఎనిశెట్టి శంకర్ ఆవిష్కరించడం జరిగింది. తమ్మారెడ్డి భరద్వాజ (సినీ దర్శక, నిర్మాత) మాట్లాడుతూ... 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అరుణోదయకు ముందుగా అభినందనలు తెలిపారు. అరుణోదయ తన ఆశయసాధనలో మరింత శక్తిని పొందుకొని ముందుకు కదిలి సాగాలన్నారు. దివి కుమార్ (జన సాహితి అధ్యక్షులు) మాట్లాడుతూ... నక్సల్బరి ఉద్యమం నుండి శ్రీకాకుళం, గోదావరిలోయ ఉద్యమాల ప్రేరణతో అరుణోదయ సంస్థ 1974 లో ఆవిర్భవించడం జరిగిందన్నారు. సాంస్కృతిక రంగంలో జీవితకాలం కృషి చేసిన వారు ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరాలు ముందుకు సాగాలన్నారు. 50 ఏళ్ల సాంస్కృతిక ఉద్యమం అనేక అనుభవాలనుంచిందన్నారు. ఫాసిజంపై పోరాడాల్సినటువంటి అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో అందరం కలిసి ముందుకు సాగాలన్నారు. జీవన్ కుమార్ (మానవ హక్కుల వేదిక) మాట్లాడుతూ.. పాట ప్రజలది, కష్టజీవులదన్నారు. అరుణోదయ పాటను ప్రజల నుండి సేకరించిందన్నారు. అందులో రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలను చొప్పించి మళ్లీ ప్రజల దగ్గరకు పాట రూపంలో అరుణోదయ తీసుకెళ్లిందన్నారు. పాట సమాజాన్ని చాలా ప్రభావితం చేసిందన్నారు.

రైతుల గురించి, స్త్రీల గురించి, పీడిత ప్రజల గురించి అనేక పాటలను అరుణోదయ ముందుకు తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా కొనియాడారు




అరుణోదయ తన కృషి ఇంకా ముందుకు కొనసాగించాల్సి ఉందని అన్నారు. మనమందరం సంస్థకు అండగా ఉండాలని, పాటను ప్రజల దగ్గరికి తీసుకెళ్లడానికి పరిశోధనలు జరగాలని అన్నారు. ప్రొఫెసర్// కొండా నాగేశ్వరావు మాట్లాడుతూ...

50 ఏళ్ల కాలంలో అరుణోదయ ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. ఈ క్రమంలో అనేక అడ్డంకులు,నిర్బంధాలను ఎదుర్కొన్నదన్నారు. ప్రజా ఉద్యమాలలో అరుణోదయ ఉందన్నారు. అరుణోదయ తన మాటను, పాటను ప్రజలకు అంకితం చేసిందన్నారు. అరుణోదయ ప్రజా సాంస్కృతి ఉద్యమాన్ని తన భుజాలపై మోసి ఉపా కేసులను ఎదుర్కొందన్నారు. పాలకులు కగార్ పేరు మీద ప్రజల పైన యుద్ధం చేయడం సరైనది కాదన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన పోరాటాలు, బహుజన బతుకమ్మ బతుకమ్మ లాంటి ఎన్నో కార్యక్రమాలను అరుణోదయ ముందుకు తీసుకొని వెళ్ళింది అన్నారు.

పాట ద్వారానే రాజకీయ, ఆర్థిక, సామాజిక, అంశాలను ప్రజలకు సులభంగా అర్థం చేయించగలరని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కృషిని విమలక్క బలంగా చేస్తుందని తన అభిప్రాయాన్ని వెళ్లబుచ్చారు. సాంస్కృతిక ఉద్యమంలో ప్రజల కోసం ప్రాణాలర్పించిన కళాకారులు ఎందరో ఉన్నారని వారందరికీ జోహార్లు అర్పించారు. నేడు పాటలపై, మాటలపై నిర్బంధం కొనసాగుతుందన్నారు.50 ఏళ్ల ప్రస్థానం చిన్న విషయం కాదన్నారు. ఎన్నో ఆలోచనలు, అనుభవాలను, ఆటంకాలను, దాడులను సమీక్షించుకొని మరింత శక్తితో ప్రజల కలలు నెరవేర్చేందుకై ముందుకు.సాగాలని,దోపిడీ,పీడనలను ఎదిరించడానికి ప్రజా సంస్కృతిని నిర్మాణాన్ని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఎనిశెట్టి శంకర్ మాట్లాడుతూ...1970 దశకంలో ఏర్పడిన అరుణోదయ సమాజంలో ఉన్న దోపిడీ, పీడలకు వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. అరుణోదయ పీడతుల పక్షాన నిలబడిందన్నారు. కుల పోరాటాలు,పర్యావరణ, బహుజన బతుకమ్మ, స్త్రీల సమస్యలను అరుణోదయ ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు.ఈ కార్యక్రమంలో.. రమేష్ పోతుల, ఏపూరి మల్సూర్, రాకేష్, అనిత( అరుణోదయ), ప్రొఫెసర్ కాసిం సార్, మోత్కూరు శ్రీనివాస్, అరుణ పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి ), పట్లోళ్ల నాగిరెడ్డి ర్ సి స్ రాష్ట్ర అధ్యక్షులు, సుజ్ఞానమ్మ, సుధాకర్ (ఏపీ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ), రాము పవర్ (ముంబాయి ), బిఎస్ రాములు, ప్రొఫెసర్ లక్ష్మి, కాకి భాస్కర్, విరసం వరలక్ష్మి, జిలుకర శ్రీనివాస్, ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న,కోలార్ శాంతమ్మ( కర్ణాటక), రాయలసీమ కళావేదిక వెంకటసుబ్బయ్య, సుంకులు (ఎ పి ర్ సి స్), ఎ ఐ ఫ్ టి యూ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్, ఆంధ్ర ప్రదేశ్ ఎ ఐ ఫ్ టి యూ రాష్ట్ర నాయకులు కరీం భాష, ఏపీ.పి డి స్ యూ రాష్ట్ర నాయకులు సతీష్, విశాఖ అరుణోదయ నాయకులు మస్తాన్, దప్పు భాస్కర్ ( వస్తాది బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత ), ప్రజా కళామండలి సత్తన్న, అరుణోదయ విజయ్, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయానికి చేరుకున్న ప్రపంచ సుందరీమణులు

పలికారు.అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పురాతన ఆలయం రామప్ప దేవాలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.అనంతరం జరిగే నృత్య ప్రదర్శనలను తిలకించారు.కాగా బుధవారం రామప్పకు భక్తులు రాకుండా పోలీసులు నిలిపివేశారు. సుందరీమణులు రాక కోసం జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో బారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

## నీరజ్ చోప్రాకు విశిష్ట గౌరవం

సంబంధించిన వివరాలను ప్రచురించింది. "టెరిటోరియల్ ఆర్మీ రెగ్యులేషన్స్, 1948లోని పారా–31 ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి, రాష్ట్రపతి మాజీ సుబేదార్ మేజర్ నీరజ్ చోప్రా, పీవీఎస్ఎం, పద్మశ్రీ, వీఎస్ఎం (గ్రామం %డ% పోస్ట్ ఆఫీస్ ఖాంద్రా, పానిపట్, హర్యానా) గారికి 2025 ఏప్రిల్ 16 నుంచి ఈ గౌరవ హోదాను ప్రదానం చేస్తున్నారు" అని మిలిటరీ వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ, మేజర్ జనరల్ జీఎస్ చౌధరి పేరిట విడుదలైన ప్రకటనలో స్పష్టం చేశారు.గతంలో పలువురు ప్రముఖ క్రీడాకారులకు కూడా ఇటువంటి గౌరవ హోదాలు లభించాయి.

## వేయి స్తంభాల గుడిలో మెరిసిన సుందరీమణులు

పాల్గొంటున్న సుందరీ మణులు హనుమకొండ లోని టూరిజం హోటల్ హరిత కాకతీయ కు సాయంత్రం 4:35 గంటలకు చేరుకోగా పూలమాలలు వేసి వారిపై పూలు చల్లి హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. సుందరీమణులు జిల్లాకు వచ్చిన సందర్భంగా వరంగల్ హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు పుష్ప గుచ్ఛాలను అందజేశారు. హనుమకొండకు చేరుకున్న అర్జెంటీనా, బ్రెజిల్, బొలివియా, కెనడా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఎల్ సాల్వేడార్, గ్వాటేమాల, హైతీ, హోండూరస్, మెక్సికో, నికరాగ్వా, పరాగ్వే, పనామా, పెరూ, అమెరికా, సూరి నామ్, వెనుజుల, బెలిజ్ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు సుందరీమణులు నృత్యాలు చేశారు.

హరిత కాకతీయ నుండి భారతీయ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేయి స్తంభాల దేవాలయానికి బయలుదేరారు.హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద వివిధ దేశాల సుందరీమణులకు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికిన మహిళలు.ఆలయ ప్రవేశ మార్గం వద్ద సుందరీమణులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్, రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీ డబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు ఆలయ ఆవరణలో ఉన్న కోనేరు ను పరిశీలించారు. వేయి స్తంభాల దేవాలయం ప్రాశస్త్యాన్ని వివరించే శిలా శాసనాన్ని పరిశీలించిన సుందరీమణులు. శిలా శాసనంలో ఉన్న ఆలయ చరిత్ర ని వివరించిన గైడ్. అనంతరం సాంప్రదాయ ప్రకారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తాంబాలంలో చెంబులో ఉన్న నీళ్లతో వివిధ దేశాల సుందరీమణులు కాళ్లను కడుక్కున్నారు. ఆలయం ఆవరణలో ఉన్న నంది విగ్రహం వద్ద ఫోటో షూట్ లో సుందరీమణులు పాల్గొన్నారు. అనంతరం కల్యాణ మంటపాన్ని దర్శించారు. అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన సుందరీమణులు. లేజర్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగులతో ఉన్న ఆలయ పరిసరాలను సుందరీమణులు ఆసక్తిగా తిలకించారు. ఆలయం వద్ద ఫోటోలు దిగారు. ప్రదక్షిణ తరువాత ఆలయంలో రుద్రేశ్వర స్వామి కి అభిషేకం చేసి పూజలు చేసిన సుందరీమణులు.దర్శనం అనంతరం వేద పండితులు సుందరీమణులకు ఆశీర్వచనాలు అందజేశారు. వేద పండితులు అందించిన తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.వేయి స్తంభాల దేవాలయం సందర్శన అనంతరం వరంగల్ కోటకు సుందరీమణులు బయలుదేరారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967